కర్నాటక ప్రభుత్వం

# తెలుగు మంజరి

## ప్రథమభాష - తెలుగు

## Telugu First Language

# 9

తొమ్మిదవ తరగతి

**Ninth Standard**

భాగం-2

పరిష్కృత ప్రతి

**(Revised)**

**KARNATAKA TEXT BOOK SOCIETY (R)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

©KTBS
NOT TO BE REPUBLISHED

## విషయ సూచిక

Q9Q6P2


| క్రమసంఖ్య | పద్యభాగం | పుట సంఖ్య |
|---|---|---|
| 6. | అనునయం - నంది తిమ్మన | 1 |
| 7. | కాశీ వైభవం - శ్రీనాథుడు | 10 |
| 8. | భక్త కన్నప్ప - పాల్కురికి సోమనాథుడు | 16 |
| 9. | ఆక్షేపణ - నన్నయ | 23 |
| | గద్యభాగం | |
| 6. | వాతావరణ కాలుష్యం - కె.యస్. శాంతలక్ష్మి | 33 |
| 7. | కొంగజపం - పరవస్తు చిన్నయసూరి | 41 |
| 8. | శ్రీ నివాస రామానుజన్ - టి.శాంతాభాస్కర్ | 51 |
| 9. | శ్రీ కృష్ణరాయబారం - తిరుపతి వేంకటకవులు | 57 |
| 10. | క్రీడలు | 66 |
| | వ్యాకరణాంశాలు | 71 |


@KTBS
NOT TO BE REPUBLISHED

# 6. అనునయం

-నంది తిమ్మన

D3J9V5

[ఒకనాడు నారద మునీంద్రుడు రుక్మిణీదేవి అంతఃపురంలో ఉన్న కృష్ణుని సందర్శించి నందనోద్యానం నుంచి తెచ్చిన పారిజాత పుష్పాన్ని భక్తితో అతనికి ఇచ్చాడు. అప్పుడు ఎదుట రుక్మిణి ఉంది. కృష్ణుని మనసులో సత్యభామ మెదిలింది. అయినా నారదుడు కనుసైగ చేయగా ఆ పూవును మాధవుడు రుక్మిణికి ఇచ్చాడు. సత్యను చిన్నబరుస్తూ నారదుడు ఏవో మాటలన్నాడు. రుక్మిణీకృష్ణులు ఊరకున్నారు. ఇదంతా చూసి సత్యభామ ఇష్టసఖి దీనిని చిలువలు పలువలుగా చేసి ఆమె చెవిన వేసింది. అప్పుడు సత్యభామ భగ్గుమంటూ మండుతున్న అగ్నికీలలాగా మారి అలక బూనింది. రుక్మిణికి పారిజాత పుష్పాన్ని మాత్రమే ఇచ్చాననీ, నీకు పారిజాత వృక్షాన్నే తెచ్చిస్తానని శ్రీ కృష్ణుడు సత్యభామను ఓదార్చుటయే ఈ పాఠ్యభాగ నేపథ్యం]

మ॥ ముని నాకిచ్చిన పూవు చందమును నే మున్నాడి యీ భోజనం
దన కర్పించిన జాడయుం దెలియఁ జెంతం బొంచి వీక్షించి పో
యిన సాత్రాజితి బోటి నావలనఁ దానేమేమి కల్పించెనో
యని ప్రద్యుమ్నుని మౌనిదండ నిడి చింతాయత్త చిత్తంబునన్ 1

* చం॥ అరదము నెక్కి కేతన పటాంచల చంచలమైన తాల్మితో
దురగజవంబు మున్గడవఁ ద్రోచి కడంగెడు తత్తఱంబుతో
దిరిగెడు బండికండ్ల పగిది భ్రమియించు మనంబు తోడ నా
హరి సనుదెంచె సత్యసముదంచిత కాంచన సౌధవీధికిన్ 2

తే॥ వచ్చి యరదంబు డిగ్గి తద్ద్వార సీమ
దారకుని నుండ నియమించి తాన యొకడు
కమలనాభుండు కక్ష్యాంతరములు గడచి
యల బలము లేని నగరెల్ల నరసి చూచి 3

సీ॥ కనక పంజర శారికలకుఁ జక్కెర వెట్టి
చదివింప రేలొకో సకియ లిపుడు
కరతాళగతుల మందిర మయూరంబుల
నాడింపరేలొకో యతివ లిపుడు

NOT TO BE REPUBLISHED ©KTBS

క్రొవ్వాడి గోళ్ళఁ దంత్రులు మీటి వీణియ
ల్వలికింప రేలొకో భామ లిపుడు
కలికి రాయంచ బోదల నెల్ల నెలయించి
నడిపింప రేలొకో పడతు లిపుడు

తే॥ ఇన్ని దినములవలె నుండదేమి నేడు
చిన్న బోయిన దీమేడ చెన్ను దఱిగి
పద్మముఖితోడ నెవ్వరేఁ బారిజాత
పుష్పవృత్తాంత మెఱిగింపఁ బోలునొక్కొ 4

కం॥ అని యనుమానించుచు నొ
య్యన గోపగృహంబు సేరి యా సత్రాజి
త్తనయ ముసుంగిడి యుండగ
ననువు మెఱయఁ జొచ్చి మాయ యచ్చు పడంగన్. 5

ఉ॥ కొందఱ మంతనంబులను గొందఱ జంకెనవాడి చూపులం
కొందఱ జేతిసన్నలఁ దగుల్పడ జేయుచుఁ జేఁ బోయి మ
ధ్యందిన భానుమండల కరావళి హోవళి వాడియున్న తీఁ
గం దలపించు నమ్మగువఁ గన్గొని యెంతయు విస్మితాత్ముడై 6

కం॥ తల వాంచి మగుడ ముసుగిడె
గొలుకుల డిగజాఱి జాలుకొను బాష్పంబుల్
పలుచని చెక్కుల లవలీ
దళపతిత మరందబిందు తతిఁ బురుడింపన్. 7

కం॥ మానవతి యిట్లు మానని
మానక్రోధముల చేఁ గుమారిలి చింతా
దీనగతి నుండ మదిలో
నూనిన ప్రేమమున నంబుజోదరుఁ డనియెన్. 8

* ఉ॥ ఇందునిభాస్య! మై తొడవు లేల ధరింపవు! సన్నకావులీ
వెందును మానలేవు, తెలుపేటికిఁ గట్టితి? వీటికారుచుల్

©KTBS NOT TO BE REPUBLISHED

కెందలిరాకుమోవిఁ దులకింపగఁ జేయక యున్కియేమి? నీ
చందము వింతయయ్యెడు: నిజంబుగ నాకెఱుగంగ ఁజెప్పుమా 9

చంll మన మరయం దలంచి యొక మార్గము పన్నితొ? నవ్వటాలకో?
నను వెఱపించెదో? యకట నాయెడ నిక్కము దప్పు గల్గెనో
వనజదళాయతాక్షి! పగవాడనె? నన్నిటు లేల చూడ? వొ
క్కనిమిషమైన నీవుదయఁ గన్గొన కుండిన నిల్వనేర్తునే? 10

కవి పరిచయం:

ఈ పాఠ్యభాగం నంది తిమ్మన రచించిన " పారిజాతాపహరణం" లోనిది. తిమ్మనార్యుడు శ్రీకృష్ణదేవరాయల అష్టదిగ్గజ కవులలో ఒకడు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవాడు. ముక్కును గూర్చి రమ్యంగా పద్యాన్ని చెప్పడం వలన ఇతనికి ముక్కుతిమ్మన అనే పేరు వచ్చిందని అంటారు. 'ముక్కు తిమ్మనార్యుని ముద్దు పలుకు" అనే ప్రశంసకు పాత్రుడైన ఇతనికవిత్వం మృదుత్వానికి. మాధుర్యానికి పేరెన్నిక గాంచింది. 'పారిజాతాపహరణం' లలిత శృంగార ప్రబంధం.

పాఠ్యభాగ సారాంశం.

నారద మునీంద్రుడు రుక్మిణీదేవి అంతఃపురంలో ఉన్న శ్రీకృష్ణుని సందర్శించి స్వర్గలోకం నుండి తెచ్చిన పారిజాత పుష్పాన్ని భక్తితో అతనికిచ్చాడు. అప్పుడు సత్యను చిన్నబరుస్తూ నారదుడేవో మాటలన్నాడు. ఇదంతా చూసిన సత్యభామ ఇష్ట సఖి దీనిని కొండంత చేసి ఆమెకు చెప్పింది.

అక్కడినుండి శ్రీ కృష్ణుడు రథముపై చంచలమైన మనస్సుతో సత్యభామ మందిరమునకు వచ్చాడు. కలకలముతో రగులుతున్న ఆ మందిరము అంతా తానే స్వయంగా కలయదిరిగి సత్యభామ కోసం వెదికాడు. సత్యభామ మందిరం అంతా అలంకార రహితమై చిన్నబోయింది. శ్రీకృష్ణుడు రుక్మిణికి పారిజాతమును ఇచ్చిన విషయము తెలిసినట్లుందని గ్రహించి వెంటనే సత్యభామ ఉన్న గదిలోకి ప్రవేశించి ఆమెను శాంతింప జేయుటకు ప్రయత్నించాడు.

శ్రీకృష్ణుని చూడగానే విచారవదనంతో అభిమానవతి అయిన సత్యభామ భర్తపట్ల మిక్కిలి కోపమును ప్రదర్శించింది. శ్రీకృష్ణుడు ప్రేమతో కోపమును తగ్గించుటకు ప్రయత్నించసాగాడు.

శ్రీకృష్ణుడు సత్యభామతో గోరంత విషయానికే కొండంత విచారింపవలసిన పనిలేదు. నీ పెదాలు ఎర్రని చిగురాకుల వలె ఎంతో ప్రకాశంగా ఉండేవి. ఆభరణాలు ధరించలేదు. పలుచని బట్టలు ఎందుకు ధరించావు? ఇప్పుడు నిన్ను చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోందని అన్నాడు.

నేను ఎక్కడికి వెళ్ళినను నాధ్యాసంతా నీమీదే ఉంటుందని ఓదార్చాడు. నేను నిన్ను చూడకుండా ఒక్క నిమిషమైనా ఉండగలనా అని శ్రీ కృష్ణుడు సత్యభామను అనునయించాడు.

NOT TO BE REPUBLISHED @KTBS

# అభ్యాసాలు

## I కొత్త పదాలు.

ముని, అరదము, తాల్మి, తురగము, అరసి, అతివలు, కైవడి, కుమారిలి, అంబుజోదరుడు, కొలుకుల, క్రోధరసము, పురుడించు

## II పదాలకు అర్థాలు.

చందము = విధము; మున్నాడి = మొదట పలికి; చెంత = దగ్గర; వీక్షించి = చూచి; దండన్ = సమీపాన; ఇడి = ఉంచి; చింతాయత్త చిత్తంబున = చింతతో కూడుకున్న మనస్సుతో; అరదము = రథము; కేతనపట = జెండా గుడ్డ; అంచల = కొనల వలె; చంచలమైన = కదులు చున్న; తాల్మితో =ఓర్పుతో; తురగ = గుర్రము; జవంబు = వేగము; త్రోచి = ముందుకు పోనిచ్చి; బండి కండ్ల పగిదిన్ = (రథ) చక్రముల వలె; డిగ్గి = దిగి; తద్ద్వార సీమ = వాకిలి ముందర; కక్ష్యాంతరములు = గదుల వరుసలు; కనకపంజర శారికలకున్ = బంగారు పంజరముననున్న గోరువంకలకు; సకియలు = చెలులు; అతివలు = స్త్రీలు; ఆడింపరేలొకో = ఎందుకు ఆటలు ఆడించరో; తంత్రులు = వీణ తీగెలు; కలికిరాయంచ బోదల నెల్లను = అందమైన రాజహంసల పిల్లలన్నింటిని; ఎలయించి = చేర్చి; చెన్ను = అందము; అనువు = ఉపాయము; తగుల్పడన్ = వశమగునట్లు; కరావళి = కిరణాల సమూహము; హావళి = ఉపద్రవము; కుమారిలి = దుఃఖించి; ఊనిన = ధరించిన; అంబుజోదరుడు = బొడ్డులో తామర పువ్వు గలవాడు (విష్ణువు); మై తొడవులు = ఒంటి పై నగలు; సన్న కావులు = పలుచని కావి బట్టలు; వీటికారుచుల్ = తాంబూలపు వాసనలు; కెందలిరాకుమోవిన్ = ఎఱ్ఱని చిగురుటాకుల వంటి పెదాలపై; మనము = మనస్సు; అరయన్ = పరీక్షింపగా; వనజదళాయ తాక్షి = తామరపువ్వుల్లాంటి కళ్లుకలది;

## III సంధులు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. చెంతంబొంచి | - | చెంతన్ | + | పొంచి | → | సరళాదేశ సంధి. |
| 2. అరదమునెక్కి | - | అరదమును | + | ఎక్కి | → | ఉకార సంధి. |
| 3. క్రొవ్వాడి | - | క్రొత్త | + | వాడి | → | ప్రాతాది సంధి. |
| 4. చేరంబోయి | - | చేరన్ | + | పోయి | → | సరళాదేశ సంధి. |
| 5. కక్ష్యాంతరము | - | కక్ష్య | + | అంతరము | → | సవర్ణదీర్ఘ సంధి. |
| 6. విస్మితాత్ముడు | - | విస్మిత | + | ఆత్ముడు | → | సవర్ణదీర్ఘ సంధి. |
| 7. నన్నిట్లు | - | నన్ను | + | ఇట్లు | → | ఉకార సంధి. |

© KTBS NOT TO BE REPUBLISHED

## IV సమాసాలు.

1. కమల నాభుడు - కమలము నాభియందు కలవాడు → బహువ్రీహి సమాసం
2. పద్మముఖి - పద్మము వంటి ముఖం కలది → బహువ్రీహి సమాసం
3. పారిజాత పుష్పం - పారిజాతమనెడి పుష్పం → సంభావనా పూర్వపద కర్మధారయం
4. చేతి సన్నలు - చేతి యొక్క సన్నలు → షష్ఠీతత్పురుష సమాసం
5. లలితాంగి - లలితమైన అంగములు కలది → బహువ్రీహి సమాసం
6. అంబుజోదరుడు - అంబుజము ఉదరము నందు కలవాడు → బహువ్రీహి సమాసం

## V పర్యాయ పదాలు.

1. ముని = మౌని, ఋషి, తపస్వి
2. రథము = తేరు, స్యందనము
3. కనకము = బంగారం, స్వర్ణం, పసిడి
4. గృహము = సదనము, సౌధం, ఇల్లు
5. కరము = చేయి, హస్తము
6. చందము = విధము, రీతి, లాగ, వలె
7. హుతాశనుడు = హుతభుక్, హవ్యవాహనుడు, అనలుడు, అగ్ని
8. మయూరము = నెమలి, కలాపము, కేకి, శిఖి
9. తాల్మి = క్షమ, ఓర్పు, సహనము
10. అతివలు = స్త్రీలు, మహిళలు, మగువలు, పడతులు

## VI నానార్థాలు.

1. కరము - చేయి, తొండము, మిక్కిలి, కిరణము
2. దళము - పత్రము, సమూహము, రేకు
3. హరి - విష్ణువు, ఇంద్రుడు, కోతి, కప్ప, సింహం.

@KTBS NOT TO BE REPUBLISHED

**VII వ్యుత్పత్త్యర్థాలు.**

1. మౌని - మౌనముగానుండువాడు (ఋషి)
2. సౌధము - సుధచేత నిర్మించ బడినది (మేడ)
3. మయూరము - పాములను భక్షించునది (నెమలి)
4. భానుడు - ప్రకాశించువాడు (సూర్యుడు)
5. హుతాశనుడు - హుతమును అశనముగా కలవాడు (అగ్ని)

**VIII కింది ఖాళీలను పూరించండి.**

1. మౌని దండ నిడి చింతాయత్త __________
2. హరి సనుదెంచె సత్య సముదంచిత __________
3. యల బలము లేని __________ నరసి చూచి
4. నడిపింప రేలోకో __________ లిపుడు
5. పుష్ప వృత్తాంత __________ నొక్కొ
6. మెఱయ జొచ్చి __________ యచ్చు పడంగన్
7. దళపతిత __________ బురుడింపన్
8. ఇందునిభాస్య __________ లేలధరింపవు?

| **IX** | **ప్రకృతి** | | **వికృతి** |
|---|---|---|---|
| 1. | భోజనం | - | బోనం |
| 2. | రథము | - | అరదము |
| 3. | సంజ్ఞ | - | సన్నె, సన్న |
| 4. | సత్యం | - | సత్తెం |
| 5. | గృహం | - | గీము |

**X కింది ప్రశ్నలకు ఒకటి/రెండు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. నారద మునీంద్రుడు పారిజాత పుష్పాన్ని ఎవరికిచ్చాడు?
2. శ్రీ కృష్ణుడు పారిజాతాన్ని ఎవరికిచ్చాడు?

©KTBS NOT TO BE REPUBLISHED

3. శ్రీ కృష్ణుడు సత్యభామ మందిరానికి దేనిపై వెళ్ళాడు?

4. కనక పంజరంలో ఏ మున్నాయి?

5. అంబుజోదరుడు అంటే ఎవరు?

6. శ్రీ కృష్ణుడు ఒక్క నిమిషము కూడా ఎవరిని చూడకుండా ఉండలేనన్నాడు?

**XI కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. శ్రీ కృష్ణుడు సత్యభామ మందిరానికి వెళ్ళినప్పుడు అక్కడి పరిస్థితులెలా ఉన్నాయి?

2. శ్రీ కృష్ణుడు సత్యభామ కోపాన్ని తగ్గించుటకు ఏ విధంగా ప్రయత్నించాడు?

3. సత్యభామ మేడ ఎందుకు చిన్న బోయింది?

**XII కింది ప్రశ్నకు పది వాక్యాలు మించకుండా జవాబు రాయండి.**

1. శ్రీ కృష్ణుడు సత్యభామను అనునయించిన విధం తెల్పండి.

**XIII కింది సందర్భాలను వివరించండి.**

1. హరి సనుదెంచె సత్య సముదంచిత కాంచన సౌధ వీధికిన్

2. పారిజాత పుష్ప వృత్తాంత మెటిగింప బోలు నొక్కొ

3. మై తొడవు లేల ధరింపవు!

4. ఒక్క నిమిషమైన నీవు దయ గన్గొన కుండిన నిల్వ నేర్తునే?

**XIV విద్యార్థులకు సూచనలు.**

అష్టదిగ్గజ కవులను గూర్చి తెలుసుకోండి.

'భువన విజయం' అంటే ఏమిటో తెలుసుకోండి.

**XV ఉపాధ్యాయులకు సూచనలు.**

ప్రబంధమంటే ఏమిటో తెల్పండి.

ప్రబంధ కవులను, వారు రాసిన కావ్యాలను పరిచయం చేయండి.

******

© KTBS NOT TO BE REPUBLISHED

# 7. కాశీ వైభవం

-శ్రీనాథుడు

X5P5L4

[వ్యాసుడు కాశీ నగరంలో నివసిస్తూ తన శిష్యులకు విద్యను నేర్పుతుండేవాడు. మధ్యాహ్న సమయంలో శిష్యులు భిక్షమెత్తుకొనేవారు. ఇది వ్యాసుని దినచర్య. అతడు తనవల్లే కాశీ నగరానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చాయని గర్వ పడుతుంటాడు. కాశీ విశాలాక్షి ఈ పరిస్థితులను గమనించి తన భర్తకు తెలియజేస్తుంది. వ్యాసున్ని పరీక్షించుటకై అతని శిష్యులు ఏ ఇంటికి వెళ్ళినా భిక్షము పెట్టేవారుకారు. ఆకలి భరించలేక వ్యాసుడు కాశీని శపించేందుకు ప్రయత్నించే సమయంలో కాశీ విశాలాక్షి ప్రత్యక్షమై మందలిస్తుంది. తన తప్పు గ్రహించిన వ్యాసుడు కాశీనగరాన్ని విడిచి వెళ్తూ తుల్యభాగ నదీ తీరంలో అగస్త్యునికి దారిలో ఎదురవుతాడు. కాశీని విడిచి రావడానికి గల కారణం అడుగుతాడు. అప్పుడు కాశీ వైభవాన్ని అగస్త్యుడు వివరిస్తాడు]

తే॥ ఆననమునందు వైవర్ణ్య మగ్గలించె
గన్నుఁగవయందు దైన్యంబు గాన బడియె
నార్తి యేదేని యొకటి నీ యంతరంగ
మూని యున్నది యిది యెట్టులొక్కొ యనఘ 1

సీ॥ లోలార్కునకు నీకు లోలోన నేమేని
బోటు పుట్టదు గదా మాటమాట
వెనకయ్య శ్రీడుంఠి విఘ్నేశ్వర స్వామి
ధిక్కరింపడు గదా తెగువ నిన్ను
నాకొన్న నిన్ను మధ్యాహ్న కాలంబున
నరయ కుండదు గదా యన్నపూర్ణ
నెపమేమియును లేక నీయెడాటమ్మున
బాటి దప్పడు గదా భైరవుండు

తే॥ ఎట్టు పాసితి మిన్నేట యిసుకతిప్ప
లెట్టు పాసితి వాస్థలం బేనుకోసు
లెట్టు పాసితి వవిముక్త హట్టభూమి
యెట్టు పాసితి విశ్వేశు నిందు ధరుని 2

© KTBS
NOT TO BE REPUBLISHED

కం॥ కాశీనందన కంతే
కాలుర శిరములకు విరులు కల్పించునొకో
లీలావనాంతరమునను,
మా లోపాముద్ర యిడిన మల్లీవల్లుల్ 3

శా॥ ఆ మందాకిని యా త్రివేణి వలనం బాబాహ్యకక్ష్యాస్థలం
బామధ్యాంతర కక్ష్య లావిమల దివ్య జ్యోతిరుజ్జృంభణ
శ్రీ మద్విశ్వపతీశ లింగము మదిం జింతింప గాశీమహా
గ్రామంబిప్పుడు నాకనుంగవకు సాక్షాత్కారముం గైకొనున్ 4

శా॥ ఆనందంబున నర్ధరాత్రముల జంద్రాలోకముల్ కాయగా
నానాసైకత వేదికాస్థలములన్ నల్దిక్కులన్ శంభుఁగా
శీ నాథున్ దరుణేందు శేఖరు శివున్ శ్రీ కంఠునిన్ బాడుదు
న్మేనెల్లం బులకాంకుర ప్రకరముల్ నిండార మిన్నేటిలోన్ 5

కం॥ గంగా యమునా తీరో
త్సంగమునఁబ్రయాగ నున్నదా శివు విశ్వే
శుం గూర్చి తపము చేసితి
నంగుష్టము ధరణి మోపి యతి ఘోరముగన్ 6

తే॥ విస్మయము నాకు మదిలోన విస్తరిల్లెఁ
బరమ ధర్మజ్ఞ కాశికా పట్టణమున
నుండు మూఢాత్ముడైనను నొండుకడకుఁ
బోవ దలపడు నీకెట్లు బుద్ధి పుట్టె 7

**కవి పరిచయం.**

శ్రీ నాథుడు 15వ శతాబ్దానికి చెందిన కవి. ఇతడు గొప్ప పండితుడు. ఈయన హరవిలాసం, శృంగారనైషథం, భీమ ఖండం, కాశీ ఖండం, శివరాత్రి మాహాత్మ్యం, పల్నాటి వీర చరిత్ర మొదలైన కావ్యాలను రచించాడు. శ్రీ నాథుని సీస పద్యాలకు ఒక విశిష్ట స్థానముంది. ఈయన అనేక చాటు పద్యాలు చెప్పాడు. పెదకోమటి వేమారెడ్డి ఆస్థానంలో విద్యాధికారిగా రాజభోగాలను అనుభవించినా వార్ధక్యంలో

NOT TO BE REPUBLISHED @KTBS

చాలా కష్టాలు పడ్డాడు. పాండిత్య పరీక్షలో గౌడడిండిమ భట్టును ఓడించి అతని కంచుఢక్కను పగల గొట్టించాడు. ప్రౌఢదేవరాయలచే ముత్యాల శాలలో కనకాభిషేక గౌరవాన్ని పొందాడు. శ్రీనాథుడు 'కవి సార్వభౌమ' బిరుదాంకితుడు. ఈ పాఠ్యభాగం 'భీమ ఖండం' ద్వితీయాశ్వాసంలోనిది.

**పాఠ్యభాగ సారాంశం :**

ముఖమంతా తెల్లబడిపోయింది నీ కళ్ళలో దీనత్వం కనిపిస్తోంది. నీమనస్సులో ఏదో బాధ వున్నట్లు అనిపిస్తోంది. దీనికి కారణమేమని వ్యాసున్ని అగస్త్యుడు అడిగాడు.

సూర్యునికీ నీకూ మాటా మాటా వచ్చి తగువు రాలేదు కదా! గణపతి నిన్ను ధిక్కరించలేదు కదా! కాశీ అన్నపూర్ణాదేవి ఆకలితో వున్న నీకు మధ్యాహ్నం అన్నం పెట్టలేదా! ఏ కారణం లేకుండా శివుడు నిన్ను దూరం చేసుకోడు కదా!

గంగానదిలోని ఇసుక తిన్నెలను, ఐదుకోసుల విస్తీర్ణం గల కాశీ నగరాన్నీ వదలి ఎలా వచ్చావని ప్రశ్నించాడు.

లీలావనంలో మా లోపాముద్ర నాటిన మల్లె తీగలకు పూసిన పూలను వినాయకుడు, శివుని శిరములకు సమర్పిస్తున్నారా? అని ప్రశ్నించాడు.

ఆ గంగానదీ, త్రివేణి సంగమం ప్రకాశవంతంగా వెలిగే శివున్ని మనసులో తలుచుకోగానే కాశీ గ్రామం ఇప్పుడే నా కళ్ళకు ప్రత్యక్ష మౌతున్నట్లున్నది.

నడిరేయి నలుదిక్కులనుండి వెన్నెల ప్రసరిస్తుండగా గంగానది ఇసుక తిన్నెల మీద కాశీ నాథుని గూర్చి ఆనందంగా గానం చేస్తుంటే ఒళ్ళు పులకరించేదని చెప్పాడు.

ప్రయాగలో ఆ సదాశివుని గూర్చి కాలి బొటనవేలు మీద నిలబడి భయంకరమైన తపస్సు చేసేవాడినని చెప్పాడు.

ఏ మూర్ఖుడు కూడా కాశీ నగరాన్ని వదలి రాడు. అలాంటి పుణ్య స్థలాన్ని వదలి నీవు వెళ్ళుతుంటే నాకు ఆశ్చర్యం కలుగుతోందని అగస్త్యుడు వ్యాసునితో చెప్పాడు.

## అభ్యాసాలు

**I కొత్త పదాలు.**

ఆననము, వైవర్ణ్యం, ఆర్తి, లోలార్కుడు, ఎడాటము, హట్టభూమి, మందాకిని, శ్రీకంఠుడు, ఉత్సంగము, దైన్యము, సైకతము, సాక్షాత్కారము.

NOT TO BE REPUBLISHED @KTBS

## II పదాలకు అర్థాలు

ఆననము = ముఖము; వైవర్ణ్యము = తెల్లబోవటం; కన్నుగవ = కన్నులజంట; ఆర్తి = దుఃఖం; ఊనియుండు = కలిగిఉండు; అర్కుడు = సూర్యుడు; ఎడాటము = విషయం; పాయు = తొలగు; మిన్నేఱు = ఆకాశగంగ; హట్టభూమి = అంగడిస్థలం; కాశీ నందన = వినాయకుడు; కాలుడు = శివుడు; మందాకిని = గంగ; బాహ్య కక్ష్యాస్థలం = గుడిముందరి ఖాళీస్థలం; జృంభణం = వికాసం, ప్రకాశం; చంద్రాలోకముల్ = చంద్రుని కిరణాలు, వెన్నెల; సైకతవేది = ఇసుక తిన్నె; శ్రీ కంఠుని = శివుణ్ణి; పులకాంకురము = పులకరించుట; ప్రకరము = సమూహం; ఉత్సంగము = ఒడి; అంగుష్ఠము = బొటన వ్రేలు; ధరణి = భూమి.

## III సంధులు.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. | నీయంతరంగము | - | నీ | + | అంతరంగము | → యడాగమ సంధి |
| 2. | లోలార్కుడు | - | లోల | + | అర్కుడు | → సవర్ణ దీర్ఘ సంధి |
| 3. | మధ్యాంతర కక్ష్య | - | మధ్య | + | అంతర కక్ష్య | → సవర్ణదీర్ఘ సంధి |
| 4. | తరుణేందు శేఖరుడు | - | తరుణ | + | ఇందు శేఖరుడు | → గుణసంధి |
| 5. | తీరోత్సంగము | - | తీర | + | ఉత్సంగము | → గుణసంధి |
| 6. | విష్ణ్వేశ్వరుడు | - | విష్ణు | + | ఈశ్వరుడు | → గుణసంధి |
| 7. | మధ్యాహ్నము | - | మధ్య | + | ఆహ్నము | → సవర్ణదీర్ఘ సంధి |
| 8. | మిన్నేరు | - | మిన్ను | + | ఏరు | → ఉకార సంధి |

## IV సమాసాలు.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | విశ్వేశుడు | - | విశ్వానికి ఈశుడు | → షష్ఠీతత్పుష సమాసం |
| 2. | ఇందుధరుడు | - | చంద్రుని ధరించిన వాడు | → ద్వితీయా తత్పురుష సమాసం |
| 3. | కాశీ పట్టణం | - | కాశీ అనుపేరుగల పట్టణం | → సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం |

## V పర్యాయ పదాలు.

1. మందాకిని = గంగ, భాగీరథి, గండకి
2. మేను = శరీరం, తనువు, కాయం
3. శివుడు = ఈశ్వరుడు, ముక్కంటి, గౌరీశుడు

@KTBS NOT TO BE REPUBLISHED

**VI నానార్థాలు.**

1. పాటి = న్యాయం, ధర్మం, సామ్యం
2. ఎడాటము = విషయం, మార్పు, వియోగం
3. ఉత్సంగము = ఒడి, తొడ, తుంటి, అంకము

**VII కింది ఖాళీలను పూరించండి.**

1. కన్ను గవయందు __________ గానబడియె
2. లోలార్కునకు నీకు __________ నేమేని
3. యెట్టు పాసితి __________ నిందు ధరుని
4. మా లోపాముద్ర యిడిన __________ వల్లుల్
5. నా కనుంగవకు __________ గై కొనున్.
6. విస్మయము నాకు __________ విస్తరిల్లె

**VIII కింది సందర్భాలను వివరించండి.**

1. ఆర్తి యేదేని యొకటి నీయంతరంగ మూనియున్నది.
2. ఎట్టు పాసితి విశ్వేశు నిందుధరుని?
3. విరులు కల్పించునొకో మా లోపాముద్ర యిడిన మల్లీవల్లుల్.
4. నాకనుంగవకు సాక్షాత్కారముం గైకొనున్.
5. తపము చేసితి నంగుష్ఠము ధరణి మోపి యతి ఘోరముగన్.
6. 'నీకెట్లు బుద్ధి పుట్టె'

**IX కింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. వ్యాసుడు కాశీ విడవడానికి అగస్త్యుడు ఊహించిన కారణాలేవి?
2. అగస్త్యుడు తనకు ఏవి కన్నులకు కట్టినట్లు కనుబడుతున్నాయని వ్యాసునితో చెప్పాడు.
3. శివుని కోసం అగస్త్యుడు ఎక్కడ తపస్సు చేశాడు?
4. అగస్త్యుడు ఎవరిని గురించి గానం చేశాడు?
5. కాశీ విడవడానికి ఇష్ట పడని వారెవరు?

NOT TO BE REPUBLISHED @KTBS

**X కింది ప్రశ్నకు 10 వాక్యాలు మించకుండా జవాబు రాయండి.**

1. వ్యాసుడు కాశీవిడిచి రావడానికి గల కారణాలను అగస్త్యుడు అడిగిన విధానాన్ని వివరించండి.

**XI విద్యార్థులకు సూచనలు.**

మరికొన్ని పుణ్యక్షేత్రాల విశిష్టతను తెలుసుకోండి.

**XII ఉపాధ్యాయులకు సూచనలు.**

విహారయాత్రకు వెళ్ళిన విద్యార్థులతో తాము చూసిన ప్రదేశాల గురించి చెప్పించండి. రాయించండి.

దేశంలోని కొన్ని ప్రసిద్ధ స్థలాలను పరిచయం చేయండి. వీలైతే విహారయాత్రకు తీసికొని వెళ్ళండి. ఆయా ప్రదేశాల విశిష్టతను విద్యార్థులు తెలుసుకుంటారు.

XIII కార్యాచరణం

శ్రీశైలం, విజయవాడ, లేపాక్షి, శ్రీకాళహస్తి మొదలగు కొన్ని ప్రసిద్ధ స్థలాలను సందర్శించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

*******

Tell the truth boldly, whether it hurts or not. Never pander to weakness. If truth is too much for intelligent people and sweeps them away, let them go; the sooner the better.

"Face the brutes." That is a lesson for all life – face the terrible, face it boldly. Like the monkeys, the hardships of life fall back when we cease to flee before them.

We must have friendship for all; we must be merciful toward those that are in misery; when people are happy, we ought to be happy, and to the wicked we must be indifferent. These attitudes will make the mind peaceful.

***- Swami Vivekananda***

# 8. భక్త కన్నప్ప

- పాల్కురికి సోమనాథుడు

H7U1C3

[ శ్రీకాళహస్తి సమీపాన వున్న అడవికి కన్నప్ప (తిన్నడు) వేటకు పోయి అడవిలో తిరిగి తిరిగి అలసిపోయి ఒక చెట్టు కింద నిద్రిస్తాడు. అప్పుడు ఆతనికి శివుడు కలలో కనిపిస్తాడు. శివుణ్ణి తన ఊరైన ఉడుమూరుకు ఆహ్వానించిన విధానాన్ని వివరించుటయే ఈ పాఠ్య భాగ సందర్భం.

మానవులలో దైవభక్తి అపారం. దేవతల ఆశీర్వాదం పొందడానికి పలురకాల భక్తి మార్గాలను ఎన్నుకొని దేవతల కృపకు పాత్రులై జీవితాలను ధన్యం చేసుకొన్న వారి కథలను మనం పురాణాలలోను మరియు కథలలోను ఎన్నెన్నో విన్నాము. అదే విధముగా అడవిలో ఒంటరిగా ఉన్న శివలింగాన్ని చూసి భక్త కన్నప్ప శివుణ్ణి భక్తితో వేడుకొన్న విధానాన్ని కవి పాల్కురికి సోమనాథుడు ఈ పద్యభాగంలో తెలిపాడు.

ఈ పాఠము పాల్కురికి సోమనాథుడు రచించిన 'బసవ పురాణం' నుండి గ్రహింప బడినది.]

@KTBS NOT TO BE REPUBLISHED



శ్రీకాళహస్తి గిరి ప్రదేశమున
శ్రీ కంఠభక్తుండు లోకైక నుతుడు
ఉడుమూరి కన్నప్ప డొక్కనాడర్థి
నడవికి వేటమై నరిగి యొక్కెడను
దోడెఱుకులు దాను దోపుననుండి
యాడ నొక్కింత నిద్రావస్థదోప

గలయగ రుద్రచిహ్నాలతోడ నీశు
డలరుచు దపసియై యరు దెంచి తన్ను
జవుకమందునిచి నొసల భూతి వెట్టి
శివతీర్థ కలశాభిషిక్తు గావించి.

"చన జన ముందట ఘనలింగ మూర్తి
గని యెదు; ప్రాణ లింగంబు నీకదియు"
నని యుపదేశించినట్లు స్వప్నమున
గని లేనిదొక ద్రోవ ముందట నున్న
బొనర నిక్కల యయ్యెబో కల యనుచు
దన తోడి యెఱుకుల నునిచి యొక్కండ
చన జన ముందట ఘన లింగ మూర్తి
యున్న సంతోషించి కన్నప్ప దేవు
డున్నత భక్తి సంయుక్తుడై మ్రొక్కి
కలగన్న చోటికి గంపగొంపోవ
ఫల సిద్ధి యగుటెల్ల భాగ్యంబుగాదె.
మును దపోమూర్తి సెప్పిన లింగమిదియ
తన ప్రాణనాథు డౌనని నిశ్చయించి

"బాస గాదింక నీప్రాణ లింగంబు
బాసి పోదగదు మాపల్లియ; కితని
గ్రక్కున గొని పోయి కట్టుదు బాక;
నిక్కడ నునుపరాదెండ గాలంగ
బుద్ధుల సెప్పియు బుజ్జగించియును
దద్దయు గీడ్పడ దగ వెడ్డు వెట్టి
వలసిన వస్తువులిల దెచ్చి యిచ్చి
వలపించి కొని పోవవలె" నని తలచి
పరమ హర్ష మున విస్ఫారాంగుడగుచు
వరముగ్ధ భావన హరున కిట్లనియె

"అక్కటా! యిది యేమి హరుడ యొక్కరుడ
యిక్కడ నుండుట యేమి గారణమొ?

NOT TO BE REPUBLISHED ©KTBS

తలసూప కేయూరి తమ్ముళ్ళ తోడ
నలిగి వచ్చితి సెప్పు మలుక దీర్చెదను
గొరగ లుమ్మెత్తపత్తిరి బూజ సేయ
మరు లెత్తి వచ్చితో యురుతరా టవికి
పరసల త్రొక్కున బడజాలకీవు
సిరిగిరి నుండక సురిగి వచ్చితివొ
జటలకు నొడలికి సవతులు వొర
నుడుప జాలక వచ్చి యడవి జొచ్చితివొ?
చెన్నయ్య గలసిన జెడె గులంబనుచు
నిన్ను లోకులు వెలియన్న వచ్చితివొ?

పలుమారు నంబికి బడి పనుల్సేయ
సొలసి వచ్చితివొ యిచ్చోట డాగంగ?
నాటి బ్రహ్మము నేడు నాయంబు దప్ప
వేటాడ వచ్చితో? వేయన నేల
నాతోడి మోహంబునన నను బ్రోవ
నేతెంచితో వేడ్క యెసగ నిచ్చటికి!
నెటయుండి వేంచేసి తెట్లు? నీబ్రదుకు?
ఇటయుండ జొచ్చితీ వెంతగాలంబు?
ఎక్కుడు గోద నిన్నిక్కడ వైచి
యెక్కడవోయ నేనే గెద జెపుము?

ఒడల నర్ధము గొన్న యుమ బోటి యెద్ది?
యెడ్డైన నవ్వారే యెక్కడివారు?
కట్టిన గోచియెక్కడ నొల్వువడితి?
వట్టేల వచ్చితి వడవికొక్కడవ?
చంక బొక్కసమును సడలియున్నదియు
శంకింప కొంపెట్టు సరియించెదయ్య!
కొండలలోన నొక్కండ వీ విట్టు
లుండంగ వెఱవవా! ఖండేందు మౌళి?
మృగములు నురగము ల్మితి మేర లేవు
నగవు గాదిచట నున్నను బ్రమాదంబు
ఎఱుకు బన్నలు గన్న నేతురు నిన్ను

గఱకంఠ! మాపల్లె గల దెల్ల సుఖము
అడవుల మనుబిళ్ళ కడు మంచి పాలు
నొడిపిలి పాసెంబు నుడుప నేతులును
నిప్ప పూవును దేనె లెల్ల ఫలాదు
లొప్పెడు వెదురు బ్రాలోగిరంబులును,
మఱియట్లుగాక నీమనసు వచ్చినను
నెఱచులు గఱకుట్టు లెన్నేని గలవు
రావయ్య! మ్రొక్కెద దేవ దేవుండ!
ప్రేవులు మాడంగ జావ దప్పినదె?''

**కవి పరిచయం :**

పాల్కురికి సోమనాథుడు 12వ శతాబ్దికి చెందిన వాడు. ఇతడు వీరశైవ కవి. సంస్కృతం, తెలుగు, కన్నడ మూడు భాషలలో గ్రంథాలు రచించాడు. బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర, సోమనాథస్తవం, అనుభవసారం, చెన్నమల్లు సీసాలు, వృషాధిపశతకం, బసవోదాహరణం మొదలగునవి ఇతని రచనలు.

తెలుగులో ద్విపద కావ్యాలు రాసిన వారిలో పాల్కురికి సోమనాథుడు మొదటివాడు. ఈయన ద్విపద సరళ సుందరంగా, పాఠకులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉంటుంది.

పాఠ్యభాగ సారాంశం :

శివభక్తుడైన భక్తకన్నప్ప ఒకనాడు శ్రీ కాళహస్తి కొండ ప్రదేశానికి వేటకై వెళ్ళి అడవి అంతా తిరిగి తిరిగి అలసిపోయి విశ్రాంతి కోసం ఒకచోట నిద్ర పోయాడు. శివుడు రుద్రాక్షమాల, కమండలం ధరించి భక్త కన్నప్పకు కలలో ప్రత్యక్షమై తనకు ప్రియమైన శివలింగమున్న చోటును తెలిపాడు. కలలో శివుడు చెప్పిన చోటికి భక్త కన్నప్ప వెళ్ళగా, అచ్చట ఉన్న ఘన శివలింగాన్ని చూసి సంతోషించి, తన భాగ్యంగా భావించి తన ఊరికి తీసుకెళ్ళి, ఆశివుని కోసం ఒక గుడిని కట్టించాలని నిర్ణయించాడు.

అడవిలో ఒంటరిగా ఎండలో మండు తున్న శివుణ్ణి ఒప్పించి తన ఊరికి తీసుకెళ్ళడానికి నానా విధాలుగా బ్రతిమాలాడు. ఒంటరిగా వున్న శివుణ్ణి చూసి తోటిసోదరులతోకాని, పార్వతితో గాని ఊరి జనాలతోకాని ఏదైనా గొడవపడి లేదా అలిగి వచ్చితివేమో చెప్పుమని, నీ అలక నేను తీరుస్తానని భక్తకన్నప్ప తన ఊరికి రమ్మని శివునిని వేడుకొన్నాడు.

కారడవిలో ఒంటరిగా వుంటే చాలా ప్రమాదం. క్రూరమృగాలు, పాములు, వేటగాళ్ళు ఎక్కువ గావున్నారు.

## అభ్యాసాలు

**I కొత్తపదాలు.**

చవుకము, నొసలు, శివ తీర్థకలశాభిషిక్తు, బాస, పాక, వెడ్డు, విస్ఫార, గొరక, మరలెత్తి, సిరిగిరి, సురిగి, మోహము, బోటి, ఎఱుకు, బన్నులు, ప్రాలు, నిక్కల, ఉరగము, ఓగిరము.

NOT TO BE REPUBLISHED @KTBS

## II అర్థాలు.

అరిగి = వెళ్ళి; అర్థిన్ = వేడుకతో; చవుకము = చతురస్రం; తోడెలుకులు = తోడువచ్చిన ఎలుకలవారు; నొసలు = నుదురు; ఘనలింగమూర్తి = గొప్ప శివలింగము; స్వప్నము = కల; నిక్కల = నిజమైన; పాక = గుడిసె; వెడ్డు = ఆశ; గొరగ = భక్తులు; ఉరుతరాటవి = గొప్ప అడవి; సురిగి = అలిగి; ఉమ = పార్వతీదేవి; బొక్కసము = జోలి; ఉరగములు = పాములు; ఒడలు = శరీరము; ఓగిరము = ఆహారము.

## III నానార్థాలు.

| | | |
|---|---|---|
| శ్రీ | = | లక్ష్మి, సంపద, సాలె పురుగు, గౌరవ సంబోధన. |
| భూతి | = | సంపద, విభూతి. |
| గిరి | = | కొండ, తిరుగు. |
| అంబిక | = | తల్లి, పార్వతి. |
| ఉరగము | = | పాము, జలగ |
| చిహ్నము | = | గుర్తు, ముద్ర |

## IV వ్యుత్పత్త్యర్థాలు.

| | | | |
|---|---|---|---|
| శ్రీ కంఠుడు | = | నల్లని కంఠము గలవాడు | (శివుడు) |
| అంబిక | = | లోకములకు తల్లి | (పార్వతి) |
| ఉరగము | = | పొట్టతో ప్రాకునది | (పాము) |
| చంద్రమౌళి | = | చంద్రుని తలయందు దాల్చినవాడు | (శివుడు) |
| ముని | = | మౌన వ్రతము పాటించు వాడు | (ఋషి) |

## V వ్యతిరేకపదాలు.

| | | |
|---|---|---|
| సంతోషించు | X | దుఃఖించు |
| భాగ్యము | X | దౌర్భాగ్యము, నిర్భాగ్యము |

## VI పర్యాయ పదాలు.

| | | |
|---|---|---|
| గిరి | = | కొండ, అద్రి, పర్వతము. |
| అడవి | = | వనము, అటవి, విపినము, అరణ్యము. |
| ఆహారము | = | ఓగిరము, భోజనము. |
| ఎండ | = | పొద్దు, తేజము, వెలుగు |
| శివుడు | = | ఈశ్వరుడు, పరమేశ్వరుడు, ముక్కంటి, రుద్రుడు. |

## VII ప్రకృతి - వికృతులు

| | | |
|---|---|---|
| అటవి | - | అడవి |
| చిహ్నము | - | చిన్నము, చిన్నె |
| సంతోషము | - | సంతసము |

© KTBS NOT TO BE REPUBLISHED

| | | |
|---|---|---|
| అంబ | - | అమ్మ |
| ఆహారము | - | ఓగిరము |
| విభూతి | - | విబూది |
| నిద్ర | - | నిదుర |
| ప్రాణము | - | పానము |

**VIII సంధులు.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| లోకైక | = | లోక | + | ఏక | = | వృద్ధి సంధి. |
| తోడెఱుకలు | = | తోడు | + | ఎఱుకలు | = | ఉకారసంధి. |
| నిద్రావస్థ | = | నిద్ర | + | అవస్థ | = | సవర్ణదీర్ఘ సంధి. |
| విస్ఫారాంగుడు | = | విస్ఫార | + | అంగుడు | = | సవర్ణదీర్ఘ సంధి. |
| మరులెత్తి | = | మరులు | + | ఎత్తి | = | ఉకార సంధి. |
| ఇచ్చోట | = | ఈ | + | చోట | = | త్రిక సంధి. |
| తపోమూర్తి | = | తపః | + | మూర్తి | = | విసర్గ సంధి. |
| బుద్ధులు సెప్పి | = | బుద్ధులు | + | చెప్పి | = | గసడదవాదేశ సంధి. |

**IX సమాసాలు.**

| | | | | |
|---|---|---|---|---|
| శ్రీకంఠుడు | - | కంఠమునందు విషము | - | బహువ్రీహి సమాసం |
| రుద్రచిహ్నాలు | - | రుద్రమైన చిహ్నాలు | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| ఘనలింగమూర్తి | - | ఘనమైన లింగమూర్తి | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| ఉన్నత భక్తి | - | ఉన్నతమైన భక్తి | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| మా పల్లియ | - | మా యొక్క పల్లియ | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| ఉరుతరాటవి | - | ఉరుతరమైన అటవి | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |

**X క్రింది వాటికి సందర్భాలను రాయండి.**

1. బొనర నిక్కల యయ్యెబో కల
2. గ్రక్కున గొని పోయి కట్టుదు బాక నిక్కడ నునుపరా దెండగాలంగ
3. సిరిగిరి నుండక సురిగి వచ్చితివా
4. మృగములు నురగముల్మితి మేరలేవు
   నగువు గాదిచట నున్నను బ్రమాదంబు.
5. గఱకంఠ మాపల్లె గలదెల్ల సుఖము''

**XI ఖాళీలను పూరింపుము.**

1. ఉడుమూరి కన్నప్ప __________ భక్తుడు.
2. భక్త కన్నప్ప __________ లో ఈశ్వరున్ని చూసాడు.
3. శివుడు __________ కలలోకి వచ్చాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

4. భక్త కన్నప్ప __________ ప్రదేశమునకు చెందిన వాడు.

5. భక్త కన్నప్పతోడు __________ వారు అడవికి వేటకై వచ్చిరి.

**XII క్రింది ప్రశ్నలకు 1-2 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. భక్త కన్నప్ప ఎవరి భక్తుడు?
2. భక్త కన్నప్ప అడవికి ఎందుకు వెళ్ళాడు?
3. ఈశ్వరుడు కన్నప్పకు ఏ విధముగా కలలో దర్శన మిచ్చాడు?
4. అంబికా దేవిపై శివుని మనస్తాప మెట్టిదని భక్త కన్నప్ప చెప్పాడు?
5. శివుడు ఎవరిపై అలిగి అడివికి వచ్చాడని భక్త కన్నప్ప అడిగాడు?

**XIII క్రింది ప్రశ్నలకు 3-4 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. భక్త కన్నప్ప కల నిజమైనదని ఏ విధముగా తెలుసుకొన్నాడు?
2. భక్త కన్నప్ప శివుణ్ణి ఏ విధముగా బుజ్జగించి తన ఊరికి తీసుకెళ్ళాలని నిర్ణయించాడు?
3. ఒంటరిగావున్న శివుణ్ణి చూసి భక్త కన్నప్ప ఏమని చెప్పాడు?
4. అడవిలో ఒంటరిగా వున్న శివుణ్ణి చూసి భక్త కన్నప్ప ఏమని విలపించాడు?
5. శివుని వస్త్రధారణను భక్త కన్నప్ప ఏ విధముగా కలలో చూచాడు?
6. శివుణ్ణి తన ఊరికి తీసుకు పోవడానికి భక్త కన్నప్ప పెట్టిన ఆశలేవి?

**XIV క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.**

1. భక్త కన్నప్ప శివుణ్ణి ఏమని ప్రార్థించాడు?
2. భక్త కన్నప్ప శివభక్తిని గురించి వివరంగా రాయండి.

**XV విద్యార్థులకు సూచనలు.**

ద్విపద లక్షణాలను తెలుసుకొని, రంగనాథ రామాయణం, పల్నాటి వీర చరిత్ర మొదలగు ద్విపద కావ్యాలను చదవండి.

**XVI ఉపాధ్యాయులకు సూచనలు.**

ద్విపద అంటే ఏమో తెలిపి మరికొన్ని ద్విపద కావ్యాలను విద్యార్థులకు పరిచయం చేయండి.

**XVII కార్యాచరణం**

ద్విపద ఛందో నియమాలను విద్యార్థులచే రాయించండి.

******

© KTBS NOT TO BE REPUBLISHED

# 9. ఆక్షేపణ

-నన్నయ

ధర్మరాజు రాజసూయ యాగం చేయ సంకల్పించి సమస్త రాజులను ఆహ్వానించాడు. రాజులందరు విచ్చేసి వారికి ఏర్పాటు చేయబడిన ఆసనాలలో ఆసీనులైనారు. భీష్మపితామహుని సూచన మేరకు ధర్మరాజు జగన్నాటక సూత్రధారి, లోక రక్షకుడైన శ్రీ కృష్ణునకు అర్ఘ్యము నిచ్చి ఉన్నత స్థానమున కూర్చుండ బెట్టినాడు. ఇది సహించని శిశుపాలుడు ధర్మరాజును, భీష్ముణ్ణి ఆక్షేపించుట ప్రస్తుత పాఠ్యభాగ సారాంశము.



NOT TO BE REPUBLISHED

వ. అనిన భీష్మవచనంబున నప్పుడు సహదేవోపనీతంబయిన యర్ఘ్యం
బర్హణీయుండయిన వాసు దేవునకు శాస్త్ర దృష్ట విధానంబున ధర్మ
తనయుం డిచ్చిన దానిం జూచి సహింపక శిశుపాలుండుపాలంభన పరుం
డయి యధోక్షజు నాక్షేపించుచు ధర్మరాజున కిట్లనియె. 1

శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట

* మII అవనీ నాథు లనేకు లుండగ విశిష్టారాధ్యులార్యుల్ మహీ
దివిజుల్ పూజ్యులు పల్వురుండగ ధరిత్రీనాథ గాంగేయు దు
ర్వ్యవసాయంబునగృష్ణుగష్టచరితున్ వార్ష్ణేయుబూజించినీ
యవివేకం బెఱిగించి తిందఱకు దాశార్హుండు పూజార్హుడే? 2

చ॥ కడుకొని ధర్మ తత్త్వ మెఱుగంగ నశక్యము ధర్మబాహు ని
న్నొడబడ నిష్ఠుడై కఱపి యుత్తము లుండగ వాసుదేవుడ
న్గడునకుఁబూజ యిమ్మని విచార విదూరుడు భీష్ముడెంతయున్
వెడగుఁదనంబునం బనిచె వృద్ధుల బుద్ధులు సంచలింపవే! 3

చ॥ ఇతనికిఁగూర్తురేని ధన మిత్తు రభీష్టములైన కార్యముల్
మతి నొనరింతు రిష్టుడని మంతురుగాక మహాత్ములైన భూ
పతులయు విప్రముఖ్యుల సభన్ విధి దృష్ట విశిష్ట పూజనా
యతికి ననర్హు నర్హుడని యచ్యుతు నర్చితుఁ జేయఁబాడియే? 4

సీ॥ ఈతని వృద్ధని యెరిగి పూజించితే
వసుదేవుఁడుండంగ వసుమతీశ?
ఋత్విజుండని విచారించి పూజించితే
ద్వైపాయ నుండుండ ధర్మయుక్తి?
యాచార్యుడని వినయమునఁబూజించితే
కృతమతుల్ ద్రోణుండుఁగృపుడు నుండ?
భూనాథు డనియెడు బుద్ధిఁబూజించితే
యాదవుల్ రాజులే యవనిమీద?

ఆ॥ బూజనీయులైన పురుషుల లోపల
నెవ్వడయ్య్య గృష్ణు డిట్టు లేల
పూజ్యులయిన వారిఁబూజింపనొల్లక
భీష్మపలుకుఁజేసి బేల వయితి! 5

చ॥ పురుష విశేష విత్తముఁడు పూజ్యుడు రాజులలోన నీ యుధి
ష్ఠిరుడని నీ గుణాళి ప్రకటించి మనంబులలోన ధారుణీ
శ్వరులు భవన్మఖంబునకు వచ్చిన నిందఱ కివ్విధంబునం
బరగ నవజ్ఞ సేయుటిది పాడియె ధర్మువె ధర్మనందనా? 6

©KTBS
NOT TO BE REPUBLISHED

కII నీ వెరుగక యిచ్చిన నిది
నా విషయమె యని మనంబునం దలపక ల
జ్జా విరహితుఁడయి యర్ఘ్యము
గోవిందుడు గొనియెఁదనకుఁగొను టుచితంబే? 7

కII చనఁబేడికి దారక్రియ
యును జెవిటికి మధుర గీతియును జీకున క
త్యనుప మనురూప దర్శన
మును జేయుటఁబోలుఁగృషుఁబూజించుటిలన్. 8

ఉII ఈయవనీశ్వర ప్రవరు లిందరు నిన్ను నగంగ నిట్లుగాఁ
జేయుదె ధర్మరాజను విశేష సమాఖ్య నిరర్థకంబుగా
ధీయుత యంచు ధర్మజ నదీసుత కృష్ణుల నెగ్గు లాడుచుం
బోయె సదంబు వెల్వడి సపుత్ర బలుండయి చైద్యు డల్కతోన్ 9

వII ఆ శిశుపాలు పిరుందన చని ధర్మనందనుండు వానిం బ్రియ
వచనంబుల ననునయించుచు నిట్లనియె. 10

కII భూరి గుణోన్నతు లనఁదగు
వారికి ధీరులకు ధరణి వల్లభులకు వా
క్పారుష్యము చన్నె మహా
దారుణమది విషము కంటె దహనము కంటెన్ 11

* ఉII ఆదిజుడైన బ్రహ్మ యుదయంబున కాస్పదమైన వాఁడు వే
దాది సమస్త వాఙ్మయములందుఁబ్రశంసితుఁ డైనవాఁడు లో
కాదిత్రిలోక పూజ్యుఁడని యాత్మనెరింగి పితామహుండు దా
మోదరుఁజెప్పెఁబూజ్యుడని యుక్తమ కాకిది యేమి దోసమే? 12

కII పరమార్థ ప్రతిభఁదమో
హరు నచ్యుతు భీష్ముడెరిగి నట్లెరుగగ నీ
కరిది శిశుపాల పెద్దల
చరితం బల్పులకు నెరుగ శక్యమె యెందున్! 13
కII గురుడని సమస్తలోకో

©KTBS NOT TO BE REPUBLISHED

త్తరుడని నీ కంటె వృద్ధతములైన నరే
శ్వరు లచ్యుతు నర్చన నెడఁ
గర మభినందింప నీకుఁగాదనఁదగునే? 14

వ. అని యా శిశుపాలుం బట్టువరుచు చున్న ధర్మ రాజునకు
భీష్ముండిట్లనియె. 15

ఉ॥ పాలిత దుర్ణయుండు శిశుపాలుడు బాలుడు వీని నేల భూ
పాలక నీకుఁబట్టువరుపన్ మరి ధర్మువెరుంగ వీనికిం
బోలునె రాగకోప పరిభూత మనస్కున కల్పరాజ్య ల
క్ష్మీలలనాంధబుద్ధి కనిమిత్త మహత్పరివాద శీలికిన్ 16

వ॥ అని ధర్మరాజును వారించి శిశుపాలుం జూచి భీష్ముండిట్లనియె 17

చ॥ అవినయ బుద్ధివై హరికి నర్ఘ్య మయోగ్యమ యంటి నీవు మూ
ర్ఖవు శిశుపాల యింకఁ బలుకన్ వలసెన్ సభలోన నున్న యా
యవనిపు లెల్ల నాతని దయం బరిముక్తులు వాని జేత నా
హవజితులుం దదీయ శరణార్థులు గాకొరులయ్య చెప్పుమా? 18

తే॥ ఉత్తమ జ్ఞాన వృద్ధు నానుండె నేని
బాలుడయ్యును బూజ్యుండు బ్రాహ్మణుండు
క్షత్రియుడు పూజ్యు డమిత విక్రమ సమృద్ధి
నుర్విపతులలో నధికుడై యుండెనేని 19

**కవి పరిచయం :**

సంస్కృత భాషలో వ్యాసమహర్షి మహాభారతాన్ని రచించారు. దీనిని తెలుగులోనికి కవిత్రయము (నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడ) అనువదించారు. మొదటి వాడైన నన్నయ ఆది, సభా పర్వాలను రచించి, అరణ్య పర్వంలో కొంత భాగం రచించి స్వర్గస్థుడయ్యాడు. విరాట పర్వం మొదలుకొని స్వర్గారోహణ పర్వంవరకు గల పదునైదు పర్వాలు తిక్కన రచించాడు. నన్నయ రచించగా మిగిలిన అరణ్య పర్వశేషభాగమును ఎఱ్ఱాప్రెగ్గడ రచించాడు.

©KTBS NOT TO BE REPUBLISHED

నన్నయ కాలము 11వ శతాబ్దము. ఇతడు రాజరాజనరేంద్రుని ఆస్థానమున ఆస్థానకవిగా ఉండే వాడు. తెలుగు భాషలో మొట్ట మొదట కావ్యాన్ని రాయడం వల్ల ఈ యనకు ఆదికవి అనియు, 'ఆంధ్ర శబ్ద చింతామణి' అనే వ్యాకరణ గ్రంథం రాయడం వల్ల వాగను శాసనుడనియు బిరుదులు. వచ్చాయి. ప్రస్తుత పాఠ్యభాగం నన్నయ రచించిన భారతంలోని సభాపర్వం నందలిది.

**పాఠ్యభాగ సారాంశం :**

భీష్ముని మాట ప్రకారము అప్పుడు ధర్మరాజు సహదేవుడు తెచ్చిన అర్ఘ్యమును కృష్ణునకు శాస్త్ర విధానమున ఇవ్వగా, దానిని చూచి ఏ మాత్రము సహింపక శిశుపాలుడు కృష్ణుని ఆక్షేపించుచు ధర్మరాజుతో ఇట్లనెను. ఓ ధర్మ రాజా! రాజు లనేకులు, విశిష్టులైన పూజింపదగిన వారు బ్రాహ్మణులు ఎంతో మంది ఉండగా భీష్ముని అవివేకం చేత దుష్ట చరిత్ర కలిగిన కృష్ణుని పూజించి, ఇక్కడకు వచ్చిన అందరకు నీ తెలివిమాలిన తనమును తెలియ జేసితివి. కృష్ణుడు పూజించుటకు అర్హుడేనా?

ఎట్టివారికైనను ధర్మతత్వాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు, ధర్మాన్ని అనుసరిస్తున్న నిన్ను ఒప్పించి భీష్ముడు వాసుదేవుడను పనికి మాలిన వానికి పూజ సల్పుమని చెప్పాడు. ఏమైనను వృద్ధులైన వారి ఆలోచనలు ఇట్లే ఉండును.

మీ కిష్టమున్న ఎడల ఇతనికి ధన మిచ్చి, మీకు తోచిన ఉపచారాలు చేయండి. కాని మహానుభావులు ఎంతో మంది ఉన్న ఈ సభలో అనర్హుడైన వానిని అర్హుడని పూజించుట న్యాయం కాదు.

ఓ రాజా! ఇతనిని వృద్ధుడని పూజించి నట్లయితే ఇతనికంటే పెద్దవాడైన వసుదేవుడున్నాడు. వేద పారంగతుడని పూజించి నట్లయితే వేదవ్యాసుడు ఇతని కంటెగొప్పవాడు ఉన్నాడు. గురువు అని పూజించినట్లయితే అపర గురువులు ద్రోణాచార్యుడు, కృపాచార్యుడు ఉన్నారు. రాజు అని పూజించినట్లయితే లోకమున యాదవులు రాజులా? ఇన్ని విధాల పూజింపదగిన వారిని పూజింపక భీష్ముని మాటలు విని అమాయకుడవైతివి.

ఓ ధర్మరాజా! పురుషులలో ఉత్తముడని, రాజులలో పూజింపదగిన వాడని రాజులందరు నీ గుణ గణాల్ని ప్రశంసిస్తుండగా, ఇక్కడకు వచ్చిన ఇంతమందికి అవమాన మెనర్చుట నీకు తగునా!

నీకు తెలియక అర్ఘ్యము ఇచ్చినను ఇది నాకు సంబంధించినదని మనసులో ఆలోచించక సిగ్గుమాలి కృష్ణుడు స్వీకరించ అతనికి సరియైన దేనా.

నపుంసకునకు కన్య నిచ్చి వివాహము చేయుట, చెవిటి వాని దగ్గర మధుర గీతమును పాడుట, గుడ్డి వానికి రమణీయ దృశ్యమును చూపుట మొదలైన వాని వలె కృష్ణుని పూజించుట కూడా వ్యర్థమే.

@KTBS NOT TO BE REPUBLISHED

ఈ రాజ శ్రేష్ఠులందరు నిన్ను ఈ విధంగా అవమానించునట్లు చేసితివి అని శిశుపాలుడు ధర్మరాజును, భీష్మునిని, కృష్ణుని పరిపరి విధాల నిందిస్తూ పుత్రులను, తన బలగాన్ని వెంట బెట్టుకొని అక్కడ నుండి కోపముతో వెళ్ళి పోయాడు.

అప్పుడు ధర్మరాజు ఆ శిశుపాలుని వెనుకనే వెళ్ళి మంచి మాటలతో వానిని ఇలా అనునయించాడు.

చేదిరాజా! గొప్ప గుణాలు కలిగిన వారికి, ధీరులకు, రాజులకు కఠినంగా మాట్లాడడం తగదు. అలా మాట్లాడడం విషంకంటె, అగ్ని కంటె మహాదారుణం.

శిశుపాలా! సృష్టికర్తయైన బ్రహ్మపుట్టుకకు కారణమైన వాడు, వేదములు మొదలైన సమస్త వాఙ్మయములలో ప్రశంసింప బడిన వాడు, మూడులోకాలలో పూజింపదగిన వాడు అని మనసులో భావించి భీష్మ పితామహుడు కృష్ణుని పూజింపుమని చెప్పాడు. ఇందులో దోష మేమున్నది?

కృష్ణుని భీష్ముడు తెలుసు కొన్నట్లు తెలుసుకొనుట నీకు సాధ్యంకాదు. పెద్ద వారి చరిత్ర తెలుసు కోవడం నీవంటి అల్పులకు శక్యం కాదు.

జగద్గురువని, లోకము నందలి సమస్తవిషయాలు తెలిసిన వాడని నీకంటె పెద్దలైన వారందరు కృష్ణుని పూజిస్తూ ఉండగా కాదనడం నీకు భావ్యంకాదు.

అని యా శిశుపాలుని సముదాయిస్తూ ఉండగా ధర్మరాజుతో భీష్ముడిలా అన్నాడు.

రాజులలో అధముడు, వయసులో చిన్న వాడైన ఈ శిశుపాలుని మాట లేల పట్టించు కుంటావు. అసూయాద్వేషాలు, కోపం నిండిన మనసు కలిగి రాజ్య మదాంధుడై అనవసరంగా వాదించు వీడు ధర్మ మెరుగునా?

అని ధర్మరాజుకు తెలియ చెప్పి శిశుపాలునితో భీష్ము డిట్లనెను.

బుద్ధిలేని వాడివై కృష్ణుడు పూజకు అర్హుడు కాదని పలికితివి. నీవు మూర్ఖుడవు. ఇంకను చెప్పవలెనన్న సభలోనున్న ఈ రాజులందరు అతని దయకు పాత్రులు. అతనిచే జయింప బడిన వారు. అందరును అతనిని ఆశ్రయించిన వారేకాని ఇతరులు కాదని తెలుసుకొమ్ము.

ఉత్తమ జ్ఞానం కలిగిన బ్రాహ్మణుడు బాలుడైనను పూజనీయుడే. అతిబల సంపన్నుడు, క్షత్రియులలో అధికు డైన క్షత్రియుడు కూడ పూజనీయుడే.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు.

### I కొత్తపదాలు.

అవని, సదంబు, గాడ్పు, గాలము, అవజ్ఞ, వంద్యుడు, త్రివిక్రము, ద్యుతి, పిఱుంద, మఖము, ఉపాలంభనం, ఉపనీతము, అరిది, ఆహవజితులు.

### II పదాల కర్థాలు.

యతి = ఋషి, సన్యాసి; విత్తము = ధనము; దారుణము = ఘోరము; ఖలుడు = చెడ్డవాడు; అల్పులు = మూర్ఖులు, నీచులు; విశిష్టత = ప్రత్యేకత; అర్ఘ్యము = పాదములు కడుగు నీరు; అంబరము = ఆకాశము; గాడ్పులు = గాలులు; అర్కుడు = సూర్యుడు; అభీష్టము = కోరిక; జడుడు = మూర్ఖుడు; వసుమతి = భూమి; ఆహవజితులు = యుద్ధమందు ఓడిపోయినవారు; ఉపాలంభన = దూషణ; అధోక్షజుడు = శ్రీకృష్ణుడు; మహీదివిజులు = బ్రాహ్మణులు; గుణాళి = గుణాల సమూహము; వార్ష్ణేయుడు = కృష్ణుడు; విచార విదూరుడు = జ్ఞానం లేనివాడు; అవజ్ఞ = తిరస్కారం; దాశార్హుడు = శ్రీ కృష్ణుడు; మఖము = యజ్ఞం, యాగం; పేడి = నపుంసకుడు, మగతనం లేనివాడు; చీకు = గుడ్డి వాడు; సమాఖ్య = పేరు; నదీసుతుడు = గంగ కొడుకు భీష్ముడు; ఎగ్గులాడుట = దూషించుట, తిట్టుట; చైద్యుడు = శిశుపాలుడు (చేది రాజ్యమునకు రాజు); పిఱుంద = వెంట; వాక్పారుష్యము = నోటిదురుసుతనం; తమోహరుడు = అజ్ఞాన మనే చీకటిని పోగొట్టువాడు (కృష్ణుడు)

### III నానార్థాలు.

| | | |
|---|---|---|
| పాడి | = | న్యాయము, పశుసంపద |
| గుణము | = | స్వభావం, అల్లెత్రాడు |
| రాజు | = | ప్రభువు, చంద్రుడు |
| భూతము | = | సమూహము, ప్రమథగణము, దయ్యం, గడచిన కాలా |
| హరి | = | విష్ణువు, సింహము, కోతి |
| ధరణి | = | భూమి, రాజ్యము |

### IV పర్యాయ పదాలు.

| | | |
|---|---|---|
| ధరణి | = | భూమి, భువి, నేల, ధరిత్రి |
| ధరణీశులు | = | వసుమతీశులు, ధరిత్రీనాథులు, భూనాథులు |
| దార | = | అర్ధాంగి, భార్య, ఇల్లాలు, గృహిణి |
| రాజు | = | ప్రభువు, చక్రవర్తి, సార్వ భౌముడు |
| హితుడు | = | మిత్రుడు, స్నేహితుడు, ఆత్మీయుడు |

@KTBS NOT TO BE REPUBLISHED

**V వ్యుత్పత్త్యర్థాలు.**

| | | |
|---|---|---|
| మురారి | = | ముర యను రాక్షసుని సంహరించినవాడు (శ్రీ కృష్ణుడు) |
| శీతాంశుడు | = | శీతలమైన కిరణములు గలవాడు (చంద్రుడు) |
| పుండరీకాక్షుడు | = | పుండరీకముల వంటి అక్షులు (కన్నులు) కలవాడు (విష్ణువు) |
| గాంగేయుడు | = | గంగాదేవికి జన్మించిన వాడు (భీష్ముడు) |
| బ్రాహ్మణుడు | = | బ్రహ్మజ్ఞానము కలవాడు |
| చైద్యుడు | = | చేది దేశమునకు రాజు (శిశుపాలుడు) |

**VI వ్యతిరేకపదాలు.**

| | | |
|---|---|---|
| వివేకము | X | అవివేకము |
| ధర్మము | X | అధర్మము |
| శక్యము | X | అశక్యము |
| అల్పులు | X | అధికులు (అనల్పులు) |
| పెద్దలు | X | పిన్నలు |
| అర్హుడు | X | అనర్హుడు |
| అవసరము | X | అనవసరము |
| హితుడు | X | అహితుడు |
| పుణ్యము | X | పాపము |
| ఉత్తములు | X | అధములు |
| జ్ఞానం | X | అజ్ఞానం. |

**VII ప్రకృతి - వికృతులు**

| | | |
|---|---|---|
| కార్యము | - | కర్జము |
| దోషము | - | దోసము |
| గుణము | - | గొనము, గునము |
| భక్తి | - | బత్తి |
| ధర్మము | - | దమ్మము |
| చంద్రుడు | - | చందురుడు, సందురుడు |
| సంభ్రమము | - | సంబరము |
| పుణ్యము | - | పున్నెము |
| శక్తి | - | సత్తువ |

NOT TO BE REPUBLISHED @KTBS

**VIII సంధులు.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మహాత్ములు | = | మహా | + | ఆత్ములు | = | సవర్ణదీర్ఘ సంధి. |
| గుణోన్నతులు | = | గుణ | + | ఉన్నతులు | = | గుణసంధి. |
| లోకోత్తరుడు | = | లోక | + | ఉత్తరుడు | = | గుణసంధి. |
| ఇద్ధరణి | = | ఈ | + | ధరణి | = | త్రిక సంధి. |
| శరణార్థి | = | శరణ | + | అర్థి | = | సవర్ణ దీర్ఘ సంధి. |
| మురారి | = | ముర | + | అరి | = | సవర్ణ దీర్ఘ సంధి. |
| ఇవ్విధము | = | ఈ | + | విధము | = | త్రిక సంధి. |
| పుండరీకాక్షుడు | = | పుండరీక | + | అక్షుడు | = | సవర్ణ దీర్ఘ సంధి. |

**IX సమాసాలు.**

| | | |
|---|---|---|
| మహీదివిజులు | మహి యందలి దివిజులు | సప్తమీ తత్పురుష సమాసం |
| గాంగేయుడు | గంగ యొక్క కుమారుడు | షష్ఠీ తత్పురుష సమాసం |
| వృద్ధుల బుద్ధులు | వృద్ధుల యొక్క బుద్ధులు | షష్ఠీ తత్పురుష సమాసం |
| వాఙ్మయము | వాక్కుల యొక్క మయము | షష్ఠీ తత్పురుష సమాసం |
| పుండరీకాక్షుడు | పుండరీకముల వంటి అక్షులు కలవాడు | బహువ్రీహి సమాసం |
| త్రిలోకములు | మూడు అయిన లోకములు | ద్విగు సమాసం. |

**X కింది వాటిని జతపరచుము.**

| అ | ఆ |
|---|---|
| యాదవుడు | ద్రోణుడు |
| పితామహుడు | శిశుపాలుడు |
| దురహంకారి | భీముడు |
| బ్రాహ్మణుడు | భీష్ముడు |
| బలవంతుడు | శ్రీకృష్ణుడు |

**XI కింది వాటిని సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

అశక్యము, అర్హుడు, ప్రకటించు, నిరర్థకము, దారుణము, అభినందించు

**XII కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానా లివ్వండి.**

1. నన్నయకు కల బిరుదము లేవి?
2. నన్నయ ఏ పర్వములను రచించాడు?
3. కృష్ణునకు అర్ఘ్యము ఇమ్మని ధర్మ రాజుకు ఎవరు చెప్పిరి?
4. ధర్మరాజును, భీష్ముణ్ణి ఆక్షేపించినది ఎవరు?
5. కురుకుల పితామహుడు ఎవరు?
6. కౌరవ పాండవులు ఎవరి వద్ద విద్య నేర్చుకొనిరి?

NOT TO BE REPUBLISHED @KTBS

**XIII కింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలు రాయండి.**

1. శిశుపాలుడు ధర్మరాజును, భీష్మునిని అధిక్షేపించిన విధ మెట్టిది?
2. కృష్ణుడు పూజార్హుడని ధర్మరాజు శిశుపాలునకు ఎట్లు వివరించెను?
3. భీష్ముడు శిశుపాలుని ఏమని నిందించెను?
4. అర్ఘ్యమునకు అర్హులు ఎవరో తెలుపుము.
5. శిశుపాలుడు శ్రీకృష్ణునెట్లు నిందించెను?

**XIV సందర్భ సహిత వ్యాఖ్యలు.**

1. దాశార్హుండు పూజార్హుడే?
2. వృద్ధుల బుద్ధులు సంచలింపవే!
3. అనర్హునర్హుడని యచ్యుతు నర్చితు జేయ పాడియే?
4. యాదవుల్ రాజులే యవని మీద?
5. పెద్దల చరితంబు అల్పులకు నెఱుగ శక్యమె యెందున్!
6. కరమభినందింప నీకు గాదనదగునే?
7. ఉత్తమ జ్ఞాన వృద్ధు నానుండె నేని బాలుడయ్యును బూజ్యుండు.

**XV ఖాళీలను పూరింపుము.**

1. నీ __________ బెఱింగించి తిందఱకు
2. యాదవుల్ రాజులే __________ మీద
3. అచ్యుతు __________ జేయ పాడియే
4. చెవిటికి __________ గీతియును
5. దారుణమది __________ కంటె దహనము కంటెన్
6. అల్పులకు __________ ఎఱుగ శక్యమె ఎందున్.
7. అవజ్ఞ సేయుటిది పాడియె ధర్మువె __________ ?

NOT TO BE REPUBLISHED ©KTBS

**XVI విద్యార్థులకు సూచనలు.**

మీ పాఠములోని ప్రధాన పౌరాణిక పాత్రలను గూర్చి వివరంగా తెలుసుకోండి. రామాయణ, మహాభారత, భాగవత కథలను తెలుసుకోండి.

**XVII ఉపాధ్యాయులకు సూచనలు.**

విద్యార్థులకు మహాభారతాన్ని వివరించి, అందులోని 18 పర్వాలను తెలియ చేయండి. పర్వం అంటే ఏమిటో వివరించి, కాండము, స్కంధములను గూర్చి కూడా తెలియ చేయండి. రామాయణ, భాగవత గ్రంథాలను కూడా తెలియ చేయండి.

******

## గద్యభాగం

# 6. వాతావరణ కాలుష్యం

కె.ఎస్ శాంతలక్ష్మి

L3V4X8

[ఈ వ్యాసం తెలుగు అకాడమీ వారు వెలువరిస్తున్న'తెలుగు' త్రైమాసిక వైజ్ఞానిక పత్రికలోనిది. దీనిని రచించిన వారు కె.ఎస్.శాంతలక్ష్మిగారు. ఆధునిక ప్రపంచాన్ని అమితంగా కలవర పెడుతున్న భయంకర సమస్యల్లో వాతావరణ కాలుష్యం ప్రధాన మైంది. పలురకాల వాతావరణ కాలుష్యాలను, నివారణ విధానాలను కె.ఎస్.శాంతలక్ష్మిగారు ఈ వ్యాసంలో స్పష్టంగా విశదీకరించారు. ఆరోగ్య ప్రదమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవడం ప్రజలు-ప్రభుత్వం తమ విధ్యుక్త ధర్మంగా భావించాలని వ్యాసకర్త సూచించారు]

వాతావరణ కాలుష్యం అన్న సమస్య అనాదినుంచి అంతో ఇంతో ఉంది. ఇసుక, తుఫానులు, అగ్ని పర్వతాలు ప్రేలడం, అడవుల దహనాల వంటి వాటివల్ల పూర్వం వాతావరణం కలుషితం అయ్యేది. జంతువృక్ష మృత కళేబరాలు, తుళ్ళినప్పుడు అనేక రకరకాలయిన వాయువులు వాతావరణాన్ని చేరేవి. కొన్నిరకాల మొక్కలు విడుదల చేసే పరాగ రేణువులు గాలిలో కలిసి కలుషితం చేస్తాయి. కాని ఈ కాలుష్యం రేటు తక్కువగా ఉండడం వల్ల గాలులు, వర్షాలు, మంచు మొదలగునవి కాలుష్యాన్ని తగ్గించేవి.

కాని ఈ నాడు అనుక్షణం పెరిగే కాలుష్యం రేటు పెద్ద సమస్యగా తయారయింది. పరిసరాల పరి రక్షణ ఒక విలాసంగా భావిస్తారు కొందరు. ఇండియావంటి పెద్ద దేశానికి అది అసాధ్యమని కొందరి భావన. కాని అది విలాసం కాదని దేశప్రజల ఆరోగ్య దృష్ట్యా అవసరమని ప్రభుత్వమూ ప్రజలూ గుర్తించడం అవసరం

కాలుష్య కారణాలు:- అంతులేని పారిశ్రామికీకరణ, ఎడతెగని జనాభా పెరుగుదల ప్రజలలో నిరక్షరాస్యత, వాతావరణ పరిశుభ్రతకు సంబంధించిన కనీస విజ్ఞానం చాలా మంది ప్రజలకు లేక పోవడం, పేదరికం, పెరిగి పోతున్న వాహనాలు నానాటికి దేశంలో వాతావరణ కాలుష్యాన్ని పెంచుతున్నాయి. జనాభా పెరుగుదలతో వాతావరణ కాలుష్యం ముడిపడి ఉంది. గ్రామ ప్రాంతాలలో నిరుద్యోగం పట్టణాలపై మోజు గ్రామీణులను నగరాలకు తరలి వచ్చేటట్లు చేస్తున్నాయి. పల్లెలు ఆర్థిక వనరులు సమకూర్చలేని స్థితిలో ఉండడంవల్ల ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారు. వలస వచ్చిన వారిలో సగం మంది మురికి వాడలు పెరగడానికి దోహదం చేస్తున్నారు. పట్టణ విస్తీర్ణం విపరీతంగా పెరుగుతున్నది. పెరిగే నగరాలు ఒక క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చిన రీతిలో పెరిగిపోతున్నాయి. కర్మాగారాలన్నీ పెద్ద పెద్ద నగరాలలోనే స్థాపించడంవల్ల పట్టణాలలో జనాభాసాంద్రత అనూహ్యంగా పెరిగి పోతున్నది. ప్రజలు రైళ్ళలోను, బస్సులలోనూ రాకపోకలు జరపడంలో సిటీ బస్సుల ఉపయోగం ఎక్కువైంది. ఇవి గాలిలోనికి విడుదల చేసే వాయువులు వాతావరణ కాలుష్యానికి దోహదం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలు పల్లెల కంటే రెండు రెట్లు వేగంతో పెరుగుతున్నాయి. పట్టణాల విస్తరణలో వ్యవసాయ

@KTBS NOT TO BE REPUBLISHED

క్షేత్రాలను ఆక్రమించడం అడవులను నరకడం వల్ల వాతావరణం కలుషిత మౌతున్నది. పెద్దపెద్ద నగరాలు ఉష్ణద్వీపాల వలే పని చేస్తున్నాయి.



@KTBS NOT TO BE REPUBLISHED

### వాతావరణ కాలుష్యం వివిధ రకాలు

1. గాలికాలుష్యం (Air Pollution)
2. నీటి కాలుష్యం (Water Pollution)
3. ఆహార కాలుష్యం (Food Pollution)
4. ధ్వని కాలుష్యం (Sound Pollution)
5. కాంతి కాలుష్యం (Light Pollution)

### 1. గాలికాలుష్యం:-

ఈ భూమీమ్మద ప్రాణులు పుట్టినప్పటినుంచి ఆక్సిజన్‌ను పీల్చుకొని, కార్బన్ డై ఆక్సైడ్‌ను వదిలేస్తున్నాయి. మనుషులు వదిలిన కార్బన్ డై ఆక్సైడును చెట్లు పీల్చుకొని, ఆక్సిజన్ వదలుతాయి. అందువల్ల గాలి పరిశుభ్రముగా ఉండేది. కాని పారిశ్రామికీకరణకోసం విచక్షణ లేకుండా, చెట్లను నరికేయడంతో పరిశ్రమలు వదిలే రసాయన పదార్థాలనుంచి గాలిని కాపాడడం చెట్లకు మించిన పనయింది. చెట్లకు గాలిని శుభ్రంచేసే శక్తి తగ్గిపోతున్నది. నగరాలలోని ప్రజలందరూ దాదాపుగా విషపూరితమైన గాలిని పీల్చి జీవిస్తున్నారు.

వ్యర్థపదార్థాలను దహనం చేసేటప్పుడు నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వాతావరణంలోనికి చేరుతుంది. రైళ్ళు, కార్లు, ట్రక్కులు విమానాలు వంటివి ఇంధనాలను అంతర్దహనం చెందించడంవల్ల

హైడ్రోకార్బన్ మోనాక్సైడ్, సీసం, నైట్రోజన్, నైట్రోజన్ ఆక్సైడ్‌లు గాలిలో చేరుతాయి. ఫ్యాక్టరీ పొగ గొట్టాలనుంచి వెలువడే వ్యర్థవాయువులు కలిసిన గాలినే పీల్చవలసి వస్తోంది.

రోజుకు సరాసరి 1500 టన్నుల కాలుష్య కణాలు నగర వాతావరణంలోనికి సరఫరా అవుతున్నాయి. ఈ కాలుష్య భూతం పరిసర పల్లెప్రాంతాలను కలుషితం చేస్తోంది.

### గాలి కాలుష్య దుష్ఫలితాలు:-

కలుషితమైన గాలిని పీల్చడం ద్వారా గొంతు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ప్రబలుతాయి. కలుషిత గాలి తాకిడికి కళ్ళు నొప్పి పుడతాయి. కాలుష్యాలు శ్వాసనాళం చేరి ప్రమాద స్థితిని సులువుగా ఏర్పరుస్తాయి. ఈ కాలుష్య వాయువులను పీల్చడం ద్వారా దగ్గు, రొంప వంటి రుగ్మతలు వస్తాయి. ఈ కాలుష్యం వల్ల ఊపిరి తిత్తులకు క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మనిషి మేధస్సులోని చురుకుదనం క్రమక్రమంగా తగ్గిపోతుంది.

సిమెంట్ పరిశ్రమలున్న చోట డస్ట్‌ఫిల్టర్స్ లేకపోతే సిమెంటు దుమ్ము ఫ్యాక్టరీ పొగ గొట్టం ద్వారా గాలిలో కలుస్తుంది. ఇది పీల్చిన వాళ్ళకి ఉబ్బసం, టి.బి (క్షయ), గొంతునొప్పి, దగ్గు రోగాలు వస్తాయి. పరిసర ప్రాంతాల్లో చెట్లు ఈ ధూళివల్ల ఉత్పాదక శక్తిని కోల్పోతున్నట్లు తెలిసింది. ఎరువుల ఫ్యాక్టరీనుంచి వచ్చే విషవాయువులవల్ల పశువులు, పంటలు నాశనమవుతాయి. పలకల పరిశ్రమల్లో, సున్నపు బట్టీల్లో పని చేసేటప్పుడు దుమ్ము, పొగ వల్ల టి.బి(క్షయ) 'సిలకోసిన' వ్యాధులు వస్తాయి. కర్మాగారాలు విడుదల చేసే వ్యర్థవాయువులు, పొగలు తాజ్‌మహల్‌కి అనర్థాన్ని కలిగించేవిగా ఉన్నాయని ఇటీవల సర్వేలో తెలిసింది.

భూమికి 15-20 మైళ్ళ ఎత్తులో ఓజోన్‌పొర ఉంటుంది. ఇది విమానం నుండి వెలువడే ప్రమాద కరమైన అతినీల లోహిత కిరణాల నుండి వాతావరణానికి రక్షణ కల్పిస్తుంది. కాని వాతావరణ కాలుష్యంవల్ల ఓజోన్‌పొర నశించిపోయి, అతినీల లోహిత కిరణాలు భూమిపై ప్రసరించి పంటల దిగుబడి తగ్గడం, ప్రజలు చర్మ క్యాన్సర్‌కు గురికావడం వంటి దుష్ఫలితాలకు దారి తీస్తుందని పరి శోధనలో తేలింది. కనుక వాతావరణంలోని ఓజోన్‌పొరను రక్షించుకోవాల్సిన ఉమ్మడి కర్తవ్యం ప్రపంచ దేశాలన్నింటిపైనా ఉన్నది.

### గాలి కాలుష్య నివారణ విధానాలు:-

వాతావరణాన్ని శుద్ధిచేయడానికి వృక్షాల పెంపకమే తిరుగులేని పద్ధతి అని ఇటీవల మాస్కోలోని పరిశోధనలవల్ల వెల్లడైంది. నగరాలలో ప్రజలు తాజా గాలిని పీల్చడానికి తగినంత మైదాన ప్రదేశాలను వదలాలి. అక్కడక్కడ పచ్చిక మైదానాలను అదేపనిగా పెంచాలి. పట్టణాలు పెరగకుండ ప్రభుత్వము, పౌరఅధికారులు జాగ్రత్తవహించాలి. నగరంలో చట్ట బద్ధంకాని

NOT TO BE REPUBLISHED @KTRS

నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇట్టి అనధికార నిర్మాణ కార్యక్రమాలను జరిపేవారిని కఠినంగా శిక్షించాలి. ఆ కట్టిన కట్టడాలను రూపుమాపడం వంటి గట్టిచర్యలు తీసుకోవాలి. అత్యధిక కాలుష్యాన్ని కలుగజేసే పరిశ్రమలను అత్యధిక జనాభాప్రాంతాలనుండి తరలించాలి. ఆవుపేడ, చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ తదితర సామాగ్రులను కాల్చివేసి తద్వారా సంప్రాప్తించే వాతావరణ కాలుష్యాన్ని తక్షణం నివారించాలి. వికేంద్రీకరణ పథకాల ద్వారా పట్టణాలలోని ట్రాఫిక్‌ని బాగా తగ్గించాలి. అత్యధిక రద్దీ ప్రాంతాలను ట్రాఫిక్ రహిత ప్రాంతాలుగా ప్రకటించాలి. కాలుష్య రకాలను తొలగించడానికి పరిశ్రమల ప్రాంతాల్లో వెట్ స్క్రబ్బర్స్, ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్స్, డస్ట్‌ఫిల్టర్స్‌ని విధిగా వాడేటట్లు పరిశ్రమల యజమానులను ప్రభుత్వం ఆదేశించాలి. విషపూరిత వ్యర్థపదార్థాలను తగు రక్షణతో భూస్థాపితం చేయాలి. పరిశ్రమలలో పరిశుభ్రతను పరిరక్షించడానికి రెజిన్లను, బాయిలర్స్ స్కేల్స్‌ని, వాటర్ లేబర్స్‌ని ఉపయోగించాలి. పారిశ్రామిక వ్యర్థపదార్థాలను బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (BOD), కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (COD)వంటి సాధనాలద్వారా కొలిచి చూచుకోవడం అత్యావసరం.

## 2. నీటి కాలుష్యం:-

నీటి కాలుష్యం పంచదార ఫ్యాక్టరీలవల్ల, సున్నపు బట్టీలవల్ల, కాగితం గుజ్జు పరిశ్రమల వల్ల, రసాయనాలు, ఎరువుల తయారీలవల్ల ఎక్కువగా జరుగుతున్నట్లుగా ఒక సర్వేలో తేలింది. భారత దేశంలోని నదీజలాలన్నీ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలతో నిండి ప్రాణాంతకాలుగా పనిచేస్తున్నాయి. కొన్ని కరిగిన ఘన పదార్థాలవల్ల త్రాగేనీళ్ళు పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో పారిఫ్లోరోసిన్ అనే వ్యాధిని కలుగ జేస్తున్నాయి. హీన శుధ్య పరిస్థితులు, అనారోగ్య వాతావరణంవల్ల చర్మవ్యాధులు కలుగ జేసే క్రిములు నీటిద్వారా ప్రబలమై మానవుని రక్తాన్ని పీల్చి రక్తహీనులుగా తయారు చేస్తాయి.

పట్టణాలలో సమస్య విపరీతమై పోవడంవల్ల రోజంతా నీరు సరఫరా చేయడానికి వీలు లేక రోజులో కొన్ని గంటలు మాత్రమే నీటిని అందించే పథకంవల్ల కొంతకాలం గొట్టాలలో పీడనం తగ్గి, అవి అతుకులున్న చోట మురుగు కాల్వల పక్కగా మంచి నీటి గొట్టాలున్నప్పుడు కొంత చెత్తా చెదారాన్ని గ్రహించి త్రాగే నీటిని కలుషితం చేసి కలరా, కామెర్లవంటి జబ్బులను కలుగ జేస్తున్నాయి.

నీటి పరిశుభ్రత పథకాలు సరిగా అమలు లేనపుడు కూడా త్రాగేనీరు కలుషితమైపోయి. రోగ కారకమవుతుంది. ప్రతి రోజు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రిమినాశక ద్రవ్యాలు ఉన్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి పరీక్షలు జరగాలి.

గ్రామాల్లో చెప్పులు వాడరు, అందువల్ల పాదాలకంటిన రోగ క్రిములు బావుల్లో చెరువుల్లో కలుస్తాయి. ఆనీటిలో పశువులను కడగడం, బట్టలు ఉతకడం వలన చర్మవ్యాధులు సంక్రమిస్తాయి.

@KTBS NOT TO BE REPUBLISHED

సురక్షిత నీటి పథకాలను అమలు జరిపి ప్రాథమిక ఆరోగ్య విజ్ఞానాన్ని చేకూర్చి నీటికాలుష్యాన్ని నివారించవచ్చు. సరియైన కాలువలు నిర్మించడంవల్ల దోమల ద్వారా వచ్చే మలేరియా, పైలేరియా మున్నగు వ్యాధుల బారినుండి రక్షణ పొందవచ్చు.

## 3. ఆహారకాలుష్యం:-

మానవుడి అజాగ్రత్తవల్ల ఆహార పదార్థాల తయారీలోను, నిల్వలోనూ కొంత కల్తీకి అవకాశం ఉంది. పంటలకు హానిచేసే క్రిములను, నాశనం చేయడానికి వాడే క్రిమి సంహారక ద్రవ్యాలు ఆహారంలో కలిపి ఉండవలసిన దానికంటే ఎక్కువ పాళ్ళలో ఉన్నప్పుడు హానికలుగ జేస్తాయి. ఇండియాలోని ప్రాణాంతక రసాయనాలు, లోహాలు సరస్సులలోను, నదులలోను నివసించే చేపలద్వారా, మొక్కల ద్వారా శరీరంలోనికి ప్రవేశించి హాని కలుగ జేస్తాయి. చేపల ద్వారా సంక్రమించిన మెర్క్యురీ శరీరంలోనికి ప్రవేశించడం వలన జాలర్లకు అంధత్వం, కోమా, మానసిక వ్యాధులు సంక్రమిస్తాయి.

చిట్టెలుకలు, బొద్దింకలు, బల్లులు మొదలైన వాటి వలన ఆహారం కలుషితం అవుతుంది. ప్రకృతి సహజ మైన కాలుష్యం కొంత, పరిశ్రమల ద్వారా కొంత, ఆహార కాలుష్యం తప్పని సరి అవుతుంది. దురాశాపరులైన స్వార్థమానవులు ఎక్కువ ధనాన్ని ఆర్జించాలనే స్వలాభాపేక్షతో అదేపనిగా కలుపుతున్న కొన్ని పదార్థాలు మానవునికి అనారోగ్య కారణాలవుతున్నాయి. ఉదాహరణకి ఈ మధ్యనే డాల్డా వనస్పతిలో ఎద్దు కొవ్వును కలుపుతున్నారని ఆ డాల్డాను వాడకూడదని హెచ్చరించారు. ఆ డాల్డా కంపెనీపై ఆంక్షలు కూడా విధించారు. ఉత్పత్తిని పెంచి లాభాలు అర్జించాలనే తపనతో పళ్ళతోటలలోను, ఆకు కూరలు, కూరగాయల తోటలలోను క్రిమిసంహారక ద్రవ్యాలు, రసాయనాలు విపరీతంగా వాడడం వలన ఈ తోటలలో పనిచేసే మగకూలీలు శ్వాసకోశ, ఉదర సంబంధ వ్యాధులకు, ఆడకూలీలు గర్భస్రావానికి గురి కావడం జరుగుతున్నది.

## 4. ధ్వని కాలుష్యం:-

పరిశ్రమల యంత్ర పరికరాలు తయారు చేసే కర్మాగారాలు, శబ్దాన్ని కలగచేసి అక్కడ పని చేసే కార్మికులకు శబ్ద కాలుష్యం ద్వారా అనారోగ్యాన్ని కలుగచేస్తున్నాయి. యంత్రాల్లో పని చేసేవారికి ఆ రణగొణ ధ్వనులవల్ల చెవుడు వచ్చే ప్రమాదముంది.

ధ్వని నిరోధకాలను వాడడం, ఇయర్ మఫ్లర్స్‌ని ఉపయోగించడం, యంత్రాలను సరియైన స్థితిలో ఉంచు కోవడం ద్వారా ధ్వని కాలుష్యాన్ని కొంత వరకు నివారించ వచ్చు.

శబ్దకాలుష్యాన్ని డెసిబల్స్ అనే ప్రమాణంలో కొలుస్తారు. ఇది 80-90 డెసిబల్స్‌ను దాటిన తరువాత అనారోగ్య హేతువు. మద్రాసులోని పరిశోధనలో వేప, కాజురినా చెట్లు శబ్దకాలుష్యాన్ని నివారించడానికి ఉపయోగించ వచ్చని పరిశోధనలో తేలింది. మన పరిశ్రమల ప్రాంతాల్లో, కర్మాగారాల ప్రాంతాల్లో వీటిని వనరులుగా నాటించి శబ్దాన్ని తగ్గించడమే కాక వాతావరణాన్ని మెరుగు పరుచు కోవచ్చు.

© KTBS NOT TO BE REPUBLISHED

నగరాలలో ఫ్యాక్టరీలు, వాహనాలు సినిమాహాల్‌లు పెరగడంతో ధ్వని కాలుష్యం నానాటికి తీవ్ర తరమౌతున్నది. నగరాలలోని ధ్వని వాతావరణ కాలుష్యాలు మనషి మీద స్లోపాయిజన్ లా పనిచేస్తున్నాయి.

## 5. కాంతి కాలుష్యం:-

కాంతి కాలుష్యం మహానగరాలలోని పరిశీలనా కేంద్రాలపై ప్రభావం చూపడం వల్ల అవి తమ నైపుణ్యాన్ని కోల్పోతూ ఉన్నాయని విపత్కరమైన పతనాన్ని ఎదుర్కోవలసి వస్తున్నదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఉదాహరణకి శాసడైగోలోని పాలోమర్ పరిశీలనా కేంద్రంలో సోడియం బాష్పదీపాలు వీధి దీపాలుగా వాడడంవల్ల కాంతి కాలుష్యానికి గురి అవుతూ ఉందని ఖగోళ శాస్త్రజ్ఞులు ఆందోళన చెందుతున్నారు.

ఇన్ని రకాల కాలుష్యాలతో నిండిన పల్లెలు, పట్టణాలు, నగరాలలోని ప్రజలు పేదరికంతో అనారోగ్య వాతావరణంలో నివసిస్తున్నారు. ప్రజలందరికీ ప్రాథమిక ఆరోగ్యం చేకూరాలంటే అధికారులు, శాసన సభ్యులు, మంత్రుల మధ్య పరస్పర అవగాహన ఏర్పడి ప్రజలలో ప్రాథమిక, విజ్ఞాన ప్రచారానికి పూనుకోవాలి. వీరందరూ ఒకరితో ఒకరు సహకరించి దీక్షాకంకణులై నగరాల పునర్నిర్మాణ కార్యక్రమాన్ని నిజాయితీతో చేపట్టిన నాడు ఆరోగ్య ప్రద వాతావరణాన్ని దేశంలో పునః ప్రతిష్ఠించగల అవకాశాలు ఏర్పడి మన దేశంలోని నగరాలన్నీ బెర్లిన్ నగరంవలె సుందరంగా తీర్చ దిద్దడానికి వీలుంటుంది.

## రచయిత్రి పరిచయం :

శ్రీమతి కె.ఎస్. శాంతలక్ష్మి గారు పేరుమోసిన రచయిత్రి. విద్యారంగంలో మూడు దశాబ్దాలపాటు సార్థకసేవ చేసిన ఉపాధ్యాయిని. మన శాస్త్రవేత్తలు, విజ్ఞానం- విశ్వకల్యాణం-వీరి రచనల్లో ముఖ్యమైనవి. ఆధునిక సాహిత్యంలో ఉత్తమ రచయిత్రిగా వీరు సుస్థిర స్థానాన్ని పొందారు.

# అభ్యాసాలు

## I కొత్తపదాలు.

పరాగ రేణువులు, విలాసం, వ్యవసాయక్షేత్రాలు, ఉష్ణద్వీపాలు, విచక్షణ, అంతర్ధానము, ఓజోన్‌పొర, అతినీలలోహితకిరణాలు, వికేంద్రీకరణ, హీనపారిశుధ్యం, సంహారకద్రవ్యాలు.

## II పదాలకు అర్థాలు.

పరాగరేణువులు = పుప్పొడి; విలాసం = ఆహ్లాదకరమైన జీవితం; ఎడతెగని = అంతులేని; నిరక్షరాస్యత = విద్యలేకుండుట; ఉష్ణద్వీపాలు = ఉష్ణోగ్రత ఎక్కువగావున్న ద్వీపాలు; విచక్షణ = మంచి, చెడుల గురించిన అవగాహన; మేధస్సు = బుద్ధి; రద్దీ = సందడి.

© KTBS NOT TO BE REPUBLISHED

**III సమాసాలు.**

1. అగ్ని పర్వతాలు = అగ్నితోకూడిన పర్వతాలు - తృతీయా తత్పురుష సమాసం
2. ఆర్థిక వనరులు = ఆర్థిక పరమైన వనరులు - విశేషణపూర్వపద కర్మధారయ సమాసం
3. రాకపోకలు = రాకమరియు పోక - ద్వంద్వ సమాసం
4. విషపదార్థము = విషముతో కూడిన పదార్థము - తృతీయా తత్పురుష సమాసం

**IV సంధులు.**

1. అంతర్మథనం = అంతః + మథనం - విసర్గ సంధి
2. ప్రాణాంతకం = ప్రాణ + అంతకం - సవర్ణదీర్ఘ సంధి

**V సొంత వాక్యాలలో ఉపయోగించండి.**

విలాసం ఎడతెగని విచక్షణ మేధస్సు

తిరుగులేని భూస్థాపితం కల్తీ

**VI క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు రాయండి.**

1. వాతావరణ కాలుష్య రకాలను తెలుపండి.
2. ప్రాణవాయువు ఏవిధంగా లభిస్తుంది?
3. సున్నపు బట్టీలు, ఎరువుల ఫ్యాక్టరీలవల్ల కలిగే నష్టమేమి?
4. పారిశ్రామిక వ్యర్థపదార్థాలను కొలిచే సాధనాలేవి?
5. నీటిని ఏవిధంగా పరిశుద్ధం చేయాలి?
6. చేపల వల్ల సంక్రమించే మోర్కరీ వ్యాధివల్ల మానవునికి ఎలాంటి హాని కలుగుతుంది?
7. పూర్వకాలంలో కాలుష్యం ఏవిధంగా జరిగేది?
8. సిమెంటు పరిశ్రమల్లో డస్ట్‌ఫిల్టర్స్ లేకపోతే కలిగే వ్యాధులేవి?

@KTBS NOT TO BE REPUBLISHED

**VII క్రింది ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. వాతావరణ కాలుష్యానికి మూల కారణాలేవి?
2. పల్లెప్రజలు పట్టణాలకు వలస పోవడానికి కారణాలేవి?
3. వాతావరణ కాలుష్యానికి పట్టణాలు ముఖ్యకారణమని ఎలా చెప్పగలవు?
4. చెట్లకు గాలిని శుభ్రంచేసే శక్తి ఎందుకు తగ్గిపోయింది?
5. ఓజోన్ కిరణాల నాశనం వలన కలిగే ప్రమాదా లేవి?
6. గాలి కాలుష్య నిర్మూలానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
7. నీటి కాలుష్యానికి కారణాలేవి?
8. పట్టణాలలో నీటికాలుష్యం ఏవిధంగా జరుగుతుంది?
9. నీటి కాలుష్యాన్ని ఏవిధంగా తగ్గించ వచ్చును?
10. ఆహారం ఏవిధంగా కలుషితమవుతుంది?
11. ఆహార కాలుష్య నివారణకు తీసుకోవలసిన చర్యలేవి?

**VIII కార్యాచరణం**

1. పరిసర విజ్ఞానం, ప్రకృతి సంరక్షణ అవశ్యకతలను గూర్చి తెలుసుకోండి?
2. స్వచ్ఛమైన గాలి, పరిశుద్ధమైన నీరు ఎందుకు అవసరమో చర్చించండి.
3. 'స్వచ్ఛ్-భారత్' కార్యక్రమాలలో పాల్గొని మీ పరిసరాలను శుభ్రం చేసి దాని అనుభవాల్ని మీ తరగతి గదిలో పంచుకోండి.

నీరు మానవాళికి జీవనాధారం. నీటిని వృథా చేయకండి

******

***Same - Sightedness :***

*Feel the presence of the Divine in all beings*
*and treat them with the same standard as you treat yourself.*

***-Swami Vivekananda***

©KTBS NOT TO BE REPUBLISHED

# 7. కొంగ జపం

S2Y7F4

– పరవస్తు చిన్నయ సూరి

[కొందరు చాలా మంచి వారుగా నటిస్తూ అమాయకుల్ని మోసగిస్తుంటారు. కానీ ఆ మోసం చాలా కాలం కొనసాగదు. ఆ మోసగాని మోసాన్ని పసిగట్టి వానికి తగిన శాస్తి చేయగల వారు ఉండనే ఉంటారు. ఒక కొంగ కొంతకాలం దొంగ జపం చేసి, అది చాలా సాధు ప్రాణి, పరోపకారియని కొలనులోని చేపలను నమ్మించి వాటికి ఉపకారం చేయుదానివలె ఆ చేపల నొక్కొక్క దానినే దూరంగా తీసుకెళ్ళి చంపి తింటూ ఉండేది. కొంగ మోసాన్ని గ్రహించిన ఒక పీత (ఎండ్రకాయ) ఉపాయంతో కొంగను మట్టు బెట్టడం ఈ పాఠ్యభాగంలోని విషయం.

ఈ పాఠ్యభాగం శ్రీపరవస్తు చిన్నయ సూరి రచించిన 'నీతి చంద్రిక'లోని 'మిత్రభేదం' నుండి గ్రహింపబడింది. సంస్కృతంలో విష్ణుశర్మ రచించిన పంచతంత్ర హితోపదేశంలోని మిత్రలాభం, మిత్రభేదం భాగాలను చిన్నయ సూరిగారు తెలుగులో అనువదించారు.

యమునా తీరంలో నొక వనమున మఱ్ఱి మానుపై గూడు కట్టుకొని నివసించు చుండిన కాకి గ్రుడ్లను ఒక త్రాచు పాము తిని వేయు చుండెను. కాకి తన మిత్రుడైన నక్క వద్దకు పోయి త్రాచువలన తనకు కలుగు చుండిన కష్టమును జెప్పుకొనెను. అపుడు నక్క కాకితో ఇలా చెప్పింది. పూర్వం ఒక కొలనులో చేపలను మోసంతో తినివేయు చుండిన కొంగను ఒక ఎండ్రి ఉపాయంతో మట్టు బెట్టిన కథను నీకు వినిపిస్తాను. నీవు కూడ ఉపాయంతో నీ శత్రువును చంపడానికి ఉపాయము నాలోచించు మనుటమే ఈ పాఠంలోని కథా వస్తువు.]

బదరికా వనమందు సారోదంబను కాసారంబు గలదు. అక్కడి కొక్క ముసలికొక్కెర వచ్చి నయనంబులు నిమీలించి యాహారంబు మాని దుష్కరంబయిన తపంబు చేయుదానివలె నొంటి కాలితో నిలువంబడి యుండెను. ఒక యెండ్రి యా తెఱంగుంజూచి కరము వెరగుపడి డాయం బోయి యిట్లనియె. "ఓయీ బకోత్తమా! నీ వనయంబు క్రశిమంబు వహించుచున్న వాడవు. చేరువ బారాడు మీనంబుల జూడనయిన నొల్లవు. ఈ యునికి యేదియేనొక్క మహార్థం బర్థించి పూనిన యనశనవ్రతానుష్టానంబు గాబోలు. నీ విచిత్ర చరిత్రంబు మదీయ శ్రోత్రపేయంబు గావింపుము. అనిన విని బకం బల్లన నిట్లనియె. ఓయీ కర్కటకోత్తమా! నీవు మిక్కిలి బుద్ధిమంతుడవు. ఆకారంబు చేతన భావంబు భావింప సమర్థుండవు. నిస్సంగుల మయి మౌన ముద్రాధారులమగు మాదృశులకు సహితము నీ వచన చాతురిమంబు సల్లాపంబు నందుల్లాసంబు పుట్టించెడు. పుట్టువు దొట్ట నా కడుపు జిచ్చునంబడి మడిసిన జంతువు లిన్ని యని యెన్నికకు రావు. ఇట్లు మదీయ జాతికి స్వాభావికంబయిన భూతహింసాధర్మంబుచే శరీర భరణంబు గావించుచుండుదును. గంగోత్తర తీరమందు మఱ్ఱి వృక్షము కొమ్మమీద నేను కూర్చుండియుండగా నా మ్రాని క్రింద నొక యోగిపుంగవుండు తన శిష్యులకు

©KTBS
NOT TO BE REPUBLISHED

నానా ధర్మంబులుపదేశించుచు వాడిట్లనియె. ''పురుషార్థం బర్థించువారి కవశ్యాచరణీయంబు లగు ధర్మంబులు వినుడు. సకల దోషంబులకు మూలంబయిన లోభంబు విసర్జింపవలయును. సర్వభూతంబుల యందు సదయుండయి యుండవలయును. అలోభంబును, భూతదయయును లేని వానికి సర్వధర్మంబు లనుష్ఠితంబులయ్యు నిరర్థకంబులగు. జీవనంబు క్షణ భంగురంబు గావున మోసపోక పురుషుండు కాలంబు పుచ్చక యుత్తమ ధర్మంబు లనుష్ఠింప వలయును అని వక్కాణింప విన్నవాడను.

ఎట్టి సుకృత విశేషంబుననో నాటంగోలె నామహానుభావుండు వచియించిన ధర్మంబులు మనంబునం బట్టి స్వప్నావస్థయందయిన మఱపునకు రావు. అదిగో నాడు మొదలు కొని పురుషార్థంబు నందు బుద్ధి నిలిపితిని. హింసా కర్మంబునకు రోసితిని. జలశైవాలాదులతో దేహధారణంబు చేయుచు ముముక్షుత్వంబు బూని ముని వృత్తి నున్నవాడను. నావుడు విని యచ్చో వసియించు మీనంబులు మోద మానంబులయి 'యాహా ఈ మహామహుండు నీరు గవిసిన నిప్పువలె నున్నవాడు. ఈతండు బక మాత్రుండు గాడ'ని పరికించి డాయంబోయి ఇట్లనియె. ఓ మహానుభావా! నీకృపావలోకంబు మాపయింబొలరింపుము. అవావిల భావంబులతో మీ సేవగోరి వచ్చిన వారము. నావుడు నా బకంబు ప్రసాద భాసురంబగు దరహాసంబు గావించుచు వాని ప్రార్థనంబు కటాక్షంబుల నంగీకరించి నాటంగోలె వానితో సఖ్యంబు గావించుచుండె. అంత నొక్క నాడు వఱువాత నాఖగంబు సౌఖశాయనికంబులయి డాయం జనుదెంచిన మీనంబు దీన వదనంబుతో బాష్పవారి పూరిత లోచనంబయి నిట్టూర్పు నిగుడ విలోకించి తల పంకించి 'కాల నియోగంబు మీర నేరికి శక్యంబు? నా విని మీనంబు లిట్లనియె. 'ఓ తపోధనా! తడవులంబట్టి నిన్నెఱుంగుదుము. నీవు సత్యసంతుష్టుండు నా నెగడితివి. అట్టి నీకు నేడిట్టి ఖేదంబు రాగతం బేమి? అనవుడు నా టక్కరి కొక్కెర యెలుంగు రాలుపడ నిట్లనియె. 'కాలము చెల్లినవాడను కాబట్టి ఇంక నూరకుండరాదని విచారించి ముముక్షుండ నయి పుత్రాది బంధంబుచే విడిపించుకొని యుంటిని. సుఖింపగంటినని యుండగా బ్రారబ్ధ కర్మ వశంబున మీ తగులంబొక్కటి ప్రాప్తంబయ్యె. మీకొక యాపద వచ్చుచున్న నుల్లంబు తల్లడిల్లుచున్నది.' అనుచు బొట బొట కన్నీరు విడుచుచు నిట్లనియె 'ఇంతకు ముందు కొందరు జాలరులు వచ్చి ఈ కొలని జలంబు కొలది పరికించి యింక గొంత నీరింకిన వత్తమని పోయిరి. ఆ మాట వినగానె నాగుండెలు బద్దలయ్యెను. అది మొదలు కొని విషణ్ణుండనయి యున్నవాడను.' నావుడు మీనంబులు విని భయంపడి యిట్లనియె ''ఎట్లయిన మమ్మీబారివలన దలుగు నెరవు పరికింప నీ వొక్కరుండవు వలంతివి. ఖేదంబు పేర్మిని విషాదంబు నొందియున్న వాడవు. ఇంతియ కాని లెస్సపరికించిన నీకుం దోపని యుపాయంబు లేదు. నీవ మాకు శరణంబు. అనిన బకంబు కొంతవడి చింతించి యిట్లనియె. ఇచ్చటికి



©KTBS NOT TO BE REPUBLISHED

గొంతదవ్వున నిత్యాపంబను కొలను గలదు. అందులకు మిమ్మందర నొక్కనాటనే కొంపోవ శక్తుండ గానుగాని యోపినంతపట్టు నానాటం గొంపోయి విడిచెద అని చెప్పి ప్రతిదినము వలసి నన్నింటని ముక్కునం గఱచుకొనిపోయి యొక్క కొండ బండమీద బెట్టుకొని భక్షించుచుం గొన్ని దినంబులలో నాకొలను నిర్మీనంబు గావించె.

అంత దొలి మిత్రంబయిన యెండ్రి బకముతో నిట్లనియె. 'నా ప్రియమిత్రుడా! యిక్కడి మీలను బారివలన దలగి రక్షించితివి. అట్లు నన్నును రక్షింపుము.' నావుడు బకంబు వల్లె యని యెండ్రిని జంచువుల నిఱికించుకొని మిక్కిలి పొడవున కెగసి తాను మీల దిన్న కొండకొమ్మునకు జక్కగా సాగి మింట బోవుచుండెను. ఆ పోకడ చూచి యెండ్రి యిట్లు చింతించెను. 'ఇప్పుడీ బకంబు నన్నుంగొనిపోక యీకొండకొమ్మునకు గాని వేరొండు చోటికి గాదు. ఈ కొండ శిఖరంబున జలంబు లెక్కడివి? ఈ గుంట మీదగాని దీని చుట్టు బట్టునగాని జలంబులు లేవని యాప్తులవలన వినియున్నాడను. ఈ బకంబు కపటంబున మీనంబులం బట్టుకొనివచ్చి యీ కొండకొమ్మున బెట్టుకొని తినియె గాబోలును. ఆహా! తెలియక ఈ ఖలుని పలుకులు విని మోసపోయితినిగదా! మాయికుల యందు బుద్ధిమంతుడు మాయావియయి ప్రవర్తిపంవలెగాని ఋజువుగా ప్రవర్తింపగూడదు. కాబట్టి యే విధముచేత నేని దీని వంచించి తప్పించుకొను నుపాయంబు కావింతుగాక.' యని వగచి కర్తవ్యంబాలోచించి లెస్సగా బుద్ధియందు గుదుర్చుకొని యిట్లనియె. "ఓయి బకోత్తమా! నీవు నన్ను గడుదవ్వు దునికిలకుండ బట్టుకొని పోజాలవు. జాతి పడితినా భూమిని సంచరించు జంతువులు నన్ను బొలియించి భక్షించును. ఆవల నీ యభిమతంబు సిద్ధింపదు. ఇప్పుడొక యుపాయము చెప్పెద వినుము. నేను నీకంఠంబు కవుగలించి పట్టుకొని వచ్చెదను. గమ్యస్థానంబునకు బోక మునుపు నాపట్టు విడువను.



ఇంత చెప్ప నేల? నా రక్షణ భారము నీదు చిత్తము వచ్చినట్లు చేయుము అనిన విని యా కొక్కెర సమ్మతించి యెండ్రి చేత గంఠంబు కౌగలింపించుకొని కొండ మీదికి బోయి కాళ్ళూన బోవునపుడు కుళీరంబు తన గిట్టలతో దాని కంఠంబు కఱుక్కున ద్రెంచి నేలబడి ప్రాణంబు తప్పించుకొని తన యిచ్చంబోయెను. కాబట్టి నీవును సదుపాయము విచారించుకొని నీ శత్రువును జంపు మని నక్క చెప్ప విని దాని చేత సెలవు తీసుకొని కాకి తన యిరవునకు వచ్చి చేరెను.

©KTBS NOT TO BE REPUBLISHED

## రచయిత పరిచయం

శ్రీమాన్ పరవస్తు చిన్నయ సూరి 1806వ సంవత్సరమున తమిళనాడుకు చెందిన చెంగల్పట్టు జిల్లాలోని శ్రీపెరంబుదూరులో జన్మించారు. తెలుగు, తమిళం, సంస్కృత భాషలను క్షుణ్ణంగా అభ్యసించారు. తెలుగు సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యాన్ని గడించారు. ఈయన మదరాసులోని పచ్చయప్ప కళాశాలలోను, రాజధాని కళాశాలలోను, ప్రధాన ఆంధ్రోపన్యాసకులుగా పనిజేశారు. వీరు శబ్ద లక్షణ సంగ్రహం, ఆంధ్ర భాషాను శాసనం, అక్షరగుచ్ఛం, విభక్తి బోధిని, ధాతుమాల, బాల వ్యాకరణం, నీతి చంద్రిక మొదలగు గ్రంథాలను రచించారు.

'నీతి చంద్రిక' ఎంతో అర్థవంతమైన, స్పష్టమైన నుడికారంతో కూడుకొన్న గ్రాంథిక భాషలో రచింపబడింది.

## పాఠ్యభాగ సారాంశము:

శ్రీమాన్ పరవస్తు చిన్నయసూరి సంస్కృతంలోని పంచతంత్ర హితోపదేశంలో మిత్రలాభం, మిత్రభేదం భాగాలను 'నీతి చంద్రిక' పేరుతో అనువదించారు.

మూలంలో విష్ణు శర్మ తాను చెప్ప దలచుకొన్న నీతులను జంతువులు, పక్షుల కథల రూపంలో రచించి చదువరులకు తెలియజేశారు.

ఒక కాకి తన గ్రుడ్లను పాము తిని వేయు చున్నదని, దాని బారినుండి బయట పడే మార్గాన్ని తెలుపమని తన మిత్రుడు నక్కను కోరింది.

అప్పుడు నక్క కాకికి ఒక చిన్న కథను చెప్పింది. మునుపు ఒక కొంగ మోసంతో కొలనులోని చేపలను బయటకు తీసుకొని పోయి తింటూ ఉండేది. ఒక ఎండ్రకాయ కొంగ మోసాన్ని గ్రహించి ఉపాయంతో కొంగను మట్టు పెట్టింది.

ఒక కొంగ సారోదమను కొలనులో ఒంటి కాలిపై నిలిచి తపస్సు చేస్తున్నట్లు నటిస్తూ ఉండేది. తన తపస్సునకు కారణమేమని అడిగిన ఎండ్రితో తాను మోక్ష సాధనకై సన్యాసియైనట్లు, తాను జీవహింస చేయనని, నీరు, పాచితో కడుపు నింపుకొంటానని చెప్పి నమ్మించింది.

చేపలు ఆ కొంగ వద్ద నిర్భయంగా తిరుగుతుంటాయి. జాలరులు వచ్చి ఆ కొలనులో చేపలు పట్టబోతున్నారని, వాటిని ఇంకొక కొలనుకు బక్కొక్కటిగా చేర్చెదనని చెప్పి కొంగ చేపలను తీసుకొని పోయి ఒక గుంటపై కూర్చొని తింటూ ఉండేది.

ఈ మోసాన్ని గ్రహించిన ఎండ్రి ఉపాయంతో కొంగ మెడను కొరికి చంపింది.

@KTBS
NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

## I కొత్తపదాలకు అర్థాలు

కాసారము = కొలను; నయనములు = కళ్ళు; నిమీలించి = మూసి; శ్రోత్రపేయంబుగావింపుము = వీనులపిందుగావింపుము; బకము = కొంగ; కర్కటకము = ఎండ్రకాయ; క్షణభంగురము = క్షణకాలములో పోవునది (నీటి బుడగలాంటిది ); శైవాలము = నీటిపాచి; వక్కాణించుట = చెప్పుట; పురుషార్థములు = మానవ జీవన లక్ష్యాలు, (ధర్మ, అర్థ, కామ, మోక్షాలు.); ముముక్షత్వము = మోక్షమునందు ఆసక్తి కలిగి వుండుట; ఖేదము = శోకము, దుఃఖము; కపటము = మోసం; దవ్వు = దూరం; కుళీరము = ఎండ్రి; దుష్కరము = కష్టమైనది; కరము = చాలా (మిక్కిలి ); డాయము = దగ్గర; మహార్థము = గొప్ప ఆశ, కోరిక; అర్థించి = కోరి; అనవశ = చేతికి దొరికిన; వ్రతానుష్టానము = వ్రతము చేయుట; నిస్సంగులు = ఏ సంఘమును లేకుండ ఉండువారు; మౌన ముద్రాధారులు = మౌనము వహించినవారు; వచన చాతురియంబు = మాట చాతుర్యము; సల్లాపము నందుల్లాసము = సంభాషణలో సంతోషం; పుట్టువు దొట్టి = పుట్టినప్పటినుండి; లోభము = పిసినారితనం; భూతదయ = ప్రాణుల పట్ల దయ; సుకృతము = పుణ్యం; కృపావలోకనము = దయగలిగిన చూపు; మోదమానంబు = సంతోషమును పొందు మనస్సు; ప్రాసాద భాసురము = ప్రసన్నతతో గూడిన; ఖగము = పక్షి; శోక శాయనికము = దుఃఖ ఛాయలతో గూడిన; విలోకించి = చూచి; శక్యము = సాధ్యము; తగులము = ఇక్కట్టు, ఇబ్బంది; ఖలుడు = దుర్మార్గుడు; మాయికులు = మోసగాళ్ళు; వంచించి = మోసం చేసి; కాలనియోగము = కాల నిర్ణయము

## II ప్రకృతి - వికృతులు

| | | |
|---|---|---|
| దూరము | - | దవ్వు |
| ధర్మం | - | దమ్మం |
| దోషం | - | దోసం |
| ప్రయాణం | - | పయనం |

## III పర్యాయ పదాలు

| | | |
|---|---|---|
| నయనములు | - | కళ్ళు, నేత్రాలు, లోచనములు |
| బకము | - | కొంగ, కొక్కెర |
| శరీరము | - | దేహము, మేను, కాయం |
| ఖగము | - | పక్షి, విహంగం, అండజం |

©KTBS NOT TO BE REPUBLISHED

## IV వ్యతిరేక పదాలు

| | | |
|---|---|---|
| హింస | X | అహింస |
| దవ్వు | X | దగ్గర |
| సంగులు | X | నిస్సంగులు |
| దయ | X | నిర్దయ |

## V సమాసాలు

| | | | |
|---|---|---|---|
| 1. | ముసలి కొక్కెర | - ముసలిదైన కొక్కెర | - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము |
| 2. | కాల నియోగము | - కాలము యొక్క నియోగము | - షష్ఠీ తత్పురుష సమాసము |
| 3. | ప్రియమిత్రుడు | - ప్రియమైన మిత్రుడు | - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము. |
| 4. | విచిత్ర చరిత్రము | - విచిత్రమైన చరిత్రము | - విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము |
| 5. | వాయస మిథునము | - వాయసముల యొక్క మిథునము | - షష్ఠీ తత్పురుష సమాసము |

## VI సంధులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కర్కటక | + | ఉత్తమ | = | కర్కటకోత్తమ | - | గుణసంధి |
| బక | + | ఉత్తమ | = | బకోత్తమ | - | గుణసంధి |
| పుత్ర | + | ఆది | = | పుత్రాది | - | సవర్ణదీర్ఘసంధి |
| గంగ | + | ఉత్తర | = | గంగోత్తర | - | గుణసంధి |
| పురుష | + | అర్ధము | = | పురుషార్ధము | - | సవర్ణదీర్ఘసంధి |

## VII నానార్థాలు

| | | |
|---|---|---|
| వనము | = | అడవి, తోట, నీరు |
| ఉల్లాసము | = | ప్రారంభం, సంతోషం |
| ధర్మము | = | స్వభావము, పుణ్యము, విధి |
| భావము | = | అభిప్రాయం, తాత్పర్యం |
| కరము | = | చేయి, తొండము, కిరణము, చాలా |

©KTBS
NOT TO BE REPUBLISHED

## VIII వివరణలు

అవస్థలు : జీవులు జీవించే కాలంలో మూడు అవస్థలు అంటే స్థితులుంటాయి. అవి 1. నిద్రావస్థ, 2. స్వప్నావస్థ, 3. జాగృదావస్థ

పురుషార్థములు : మానవుని జీవిత లక్ష్యాలు నాలుగు. అవి 1. ధర్మ, 2. అర్థ, 3. కామ, 4. మోక్షము. మానవులు ధర్మ మార్గంలో నడచుకొంటూ న్యాయ రీతిలో ధనార్జన చేయాలి. ఆ సంపాదనతో తమకోర్కెలు, ఆశయాలను నెరవేర్చుకోవాలి. జీవనానంతరము మోక్షం పొందడానికి జీవితకాలం పూర్తిగా దాన, ధర్మ, భక్తి, పుణ్యం చేస్తూ జీవితం గడపాలి. మన పెద్దలు ధర్మ, మోక్షముల మధ్య అర్థకామములను చేర్చి చెప్పియున్నారు. అంటే ధర్మ మార్గంలో అర్థ కామముల సాధన చేస్తూ మోక్షపథం తప్పిపోకుండా చూసుకోవాలని దీని అర్థం.

## IX ఖాళీలను పూరించండి.

1. కొంగను ________________ ఉపాయంతో చంపెను.
2. కొంగ జపము చేయుదాని వలె ________________ కాలితో నిలచియుండెను.
3. కర్కటకోత్తమా! నీవు ఆకారంబుచే ________________ భావింప సమర్థుండవు.
4. సకల దోషంబులకు మూలంబయిన లోభంబును ________________
5. ఆహా! ఈ మహానుభావుడు నీరు గవిసిన ________________ వలె నున్నాడు
6. కాల నియోగంబు మీర నేరికి ________________ ?
7. ప్రారబ్ధ కర్మవశంబున మీతగులంబొకట ________________
8. ఈ గుంటిమీద గాని చుట్టు పక్కలగాని ________________ లేవని అప్పుల వలన వినియుంటిని.
9. బకంబు కొన్ని దినములలో నాకొలను ________________ గావించెను
10. బకంబునకు తొలి మిత్రము ________________

## X జతపరచి రాయండి.

| | అ | ఆ | |
|---|---|---|---|
| 1. | సల్లాపమునందు | కొక్కెర | ( ) |
| 2. | జీవనంబు | రోసితిని | ( ) |
| 3. | టక్కరి | ఉల్లాసము | ( ) |
| 4. | హింసా కర్మములకు | క్షణ బంగురంబు | ( ) |
| 5. | గుండెలు | చెల్లిన వాడను | ( ) |
| 6. | కాలము | బద్దలయ్యెను | ( ) |

NOT TO BE REPUBLISHED ©KTBS

**XI. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో జవాబులు రాయండి.**

1. కాకి తన కష్టము నెవరితో చెప్పుకొనింది?
2. కొంగ ఏమి చేస్తున్నట్లు నిలబడి ఉండేది?
3. కొంగను మొట్టమొదలు పలుకరించిన దెవరు?
4. ముముక్షువు అనగా నేమి?
5. కొంగ మాటలు విన్న చేపలు ఏమను కొన్నాయి?
6. జాలరులు ఏమని మాట్లాడుకొని వెళ్ళారని కొంగ చెప్పింది?
7. కొంగ చేపలను ఎచ్చటకు కొనిపోయెదనని అభయ మిచ్చింది?
8. కొంగ చేపలను ఎక్కడకు తీసుకొని పోయింది? ఏమి చేసింది?
9. ఎండ్రి కొంగను ఏమి కోరింది?
10. చివరకు ఎండ్రి ఏమి చేసింది?

**XII. ఈ క్రింది ప్రశ్నలకు రెండు, మూడు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. కాకికి వచ్చిన కష్టము ఏమి?
2. కొంగ ఏ విధముగ జపము చేస్తూ ఉండేది?
3. ఎండ్రి కొంగను ఏమని ప్రశ్నించింది?
4. కొంగ ఎండ్రికి ఏమి బదులు చెప్పింది?
5. చేపలు కొంగను గురించి ఏమను కొన్నాయి?
6. కొంగ దుఃఖాన్ని ఎలా ప్రకటించింది?
7. కొంగ తన దుఃఖానికి చెప్పిన కారణమేమి?
8. చేపలు కొంగను ఏమని ప్రార్థించాయి?
9. చేపలను రక్షింతునని కొంగ ఏమి చెప్పింది?
10. కొంగను ఎండ్రి ఏమని వేడుకొనింది?
11. అపాయమును గ్రహించిన ఎండ్రి కొంగను ఏమి చేసింది?

©KTBS NOT TO BE REPUBLISHED

**XIII. ఈ క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.**

1. కొంగ ఋషి పుంగవుని నుండి విన్న ధర్మమేమి?

2. ఋషినుండి ధర్మమును విన్న తరువాత కొంగ జీవనం ఎలా సాగించినదని చెప్పింది?

3. చేపలకు కష్టం రాబోతున్నదని కొంగ ఎలా నటించి చెప్పింది?

4. ఎండ్రి కొంగ చేస్తున్న మోసాన్ని ఎలా గ్రహించింది? ఏ విధంగా కొంగను చంపింది?

5. 'కొంగ జపం' పాఠంలో మనం అర్థం చేసుకో దగ్గ నీతి ఏమి?

**XIV. ఈ క్రింది మాటలను సందర్భసహితంగా వివరించండి.**

1. ఆకారంబు చేతను భావంబు భావింప సమర్థుండవు.

2. సకల దోషంబులకు మూలంబయిన లోభంబు విసర్జింపవలయును.

3. ఆహా! ఈ మహానుభావుడు నీరు గవిసిన నిప్పువలె నున్నాడు.

4. కాల నియోగంబు మీర నేరికి శక్యంబు?

5. నా రక్షణా భారము నీదు చిత్తము వచ్చినట్లు చేయుము.

**XV. ఈ క్రింది పదాలను మీ సొంత వాక్యాలలో రాయండి.**

బుద్ధిమంతుడు

సమర్థుడు

సల్లాపము

ఉల్లాసము

టక్కరి

కపటము

@KTBS NOT TO BE REPUBLISHED

## XVI. విద్యార్థులకు సూచనలు

'నీతి చంద్రిక'లోని మరికొన్ని కథలను ఉపాధ్యాయుల నడిగి తెలుసుకోండి. గ్రంథాలయంలో పుస్తకాలనుండి చదవండి. మీరు తెలుసుకొన్న కథలను బడిలో చెప్పండి.

## XVII. ప్రణాళికా కార్యం:

1. జంతువుల పేర్లను వ్రాసి వాటి చిత్రాలను సేకరించి అతికించండి. అవి చేసే ధ్వనులను రాయండి.

| జంతువుపేరు | చిత్రం | నివాస స్థలం | ధ్వని |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

2. కొన్ని పక్షుల పేర్లను వ్రాసి వాటి చిత్రాలను సేకరించి అతికించండి.
3. కొన్ని ప్రాకుడు జంతువుల పేర్లను వ్రాసి వాటి చిత్రాలను సేకరించి అతికించండి.
4. నీటి, బయట సంచరించు ఉభయ ప్రాణుల పేర్లను రాసి, వాటి చిత్రాలను సేకరించి అంటించండి.

******

@KTBS NOT TO BE REPUBLISHED

# 8. శ్రీనివాస రామానుజన్

టి. శాంతాభాస్కర్

Z8H8G7

[ప్రతి సంవత్సరం డిసెంబర్ 22ను "మేథమేటిక్స్‌డే"గా జరుపుకొంటున్నాం. ఎందుకో తెలుసా? గణిత శాస్త్రంలో ఆర్యభట్టారకుడు, భాస్కరాచార్యులు తరువాత భారత దేశానికి పేరు తెచ్చిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్. ఈ పాఠంలో ఆయన ప్రతిభా విశేషాలు వివరింప బడ్డాయి.]

శ్రీనివాస రామానుజన్ తమిళనాడులోని ఈరోడ్‌లో 1887 సం॥ డిసెంబర్ 22న జన్మించాడు. తల్లిదండ్రులు శ్రీనివాస అయ్యంగార్, కోమలమ్మాళ్లు. రామానుజన్‌ను ముద్దుగా చిన్నస్వామి అని పిలిచేవారు. 1892లో కుంభకోణంలోని ఒక వీధి బడిలో ప్రాథమిక విద్య అభ్యసించాడు. పువ్వుపుట్టగానే పరిమళిస్తుందన్నట్లు చిన్ననాటనే గణితంలో ప్రతిభను ప్రదర్శించాడు. పై తరగతి పిల్లలు కూడా ఇతనితో లెక్కలు చెప్పించుకొనేవారు. ఎలాంటి లెక్కలైనా చిటికెలో చేసే రామానుజన్ పెద్ద సంఖ్యలలో గుణాకారం, భాగాహారాలను మెదడులోనే చేసి, ఉపాధ్యాయుల్ని అబ్బుర పరచేవాడు. ఒకసారి ఉపాధ్యాయుడు తొమ్మిది పళ్ళను ముగ్గురికి పంచితే ఒక్కొక్కరికి మూడు వస్తాయని చెప్పాడు. అయితే రామానుజన్ "అసలు పళ్ళే పంచకున్నా ఒక్కొక్కరికి పండు వస్తుందా?"అని అడిగాడు. పిల్లలందరూ ఆ ప్రశ్నకు పగల బడి నవ్వినా, ఉపాధ్యాయుడు రామానుజన్ తెలివి తేటలకి ముగ్ధుడై ప్రశంసించారు. సున్నను సున్నచే భాగిస్తే వచ్చేవిలువ అనంతం అని మన ప్రాచీన భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు భాస్కరా చార్యుడు ఎప్పుడో నిరూపించాడు. విద్యార్థి దశలోనే గణిత శాస్త్రంలో రామానుజన్ చూపిన ప్రావీణ్యాన్ని ఆతరువాత కథలుగా చెప్పుకునేవారు. ఈనాటి సూపర్ కంప్యూటర్లనే తలదన్నే మేధావిగా అతనికి చిన్న నాటనే గుర్తింపు లభించింది. గణితం అంటే ప్రాణంగా భావించే రామానుజన్ జ్ఞాపకశక్తికి అందరూ ఆశ్చర్య పోయేవారు.

ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు 'లోని' రాసిన త్రికోణమితి గ్రంథాన్ని చూసి పూర్తిగా అర్థం చేసుకున్నాడు. 1903లో 'కార్' రచించిన "ఎ సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ అండ్ అప్లైడ్ మేథమేటిక్స్" అనే పుస్తకం చదివాడు. ఆ పుస్తకమే గణితశాస్త్రంలో రామానుజన్ లో అంతర్లీనంగా ఉన్న అసంఘటిత ప్రతిభను వెలికి తీసింది.

గమ్మత్తుగా ఉండే 'వర్గం' ను కనుగొనేందుకు ఈ గ్రంథం ఎంతో తోడ్పడింది. ఆ పుస్తకంలో వైశ్లేషిక రేఖా గణితం, బీజగణితం, కలన గణితం, త్రికోణ మితులకు సంబంధించి 1665 సిద్ధాంతాలున్నాయి. వాటికి నిరూపణలుగానీ వివరణలుగానీ లేక పోవడం వల్ల రామానుజన్ తానే స్వయంగా ఆ వివరణలన్నీ విపులీకరించి వాటికి ఉపపత్తులను కూడా కనుగొన్నాడు. ఆ వివరణలన్నీ చిత్తుకాగితాలపై రాశాడు. అదే రామానుజన్ చిత్తు నోట్సుగా పేరు పొందింది. ఈనాటికీ దానిపై పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

రామానుజన్ మద్రాసు యూనివర్శిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తముడిగా ఉత్తీర్ణుడై కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో స్కాలర్ షిప్ అర్హత సాధించాడు. ఎఫ్. ఎ కోర్సులో చేరినా, ఎప్పుడూ గణితం లోనే మునిగితేలే రామానుజన్ ఇతర విషయాలపై చూపిన అశ్రద్ధవలన అనుత్తీర్ణుడయ్యాడు. కాలేజీ విద్యకు స్వస్తి పలికి గణితంలో స్వతంత్రంగా కృషిని కొనసాగించాడు. తాను కనుగొన్న కొత్త సిద్ధాంతాలను పత్రికల్లో ప్రకటించేవాడు. తరువాత ఆయన ప్రతిభ దేశ విదేశాల్లోకి ప్రాకి గణిత మేధావులచే ప్రశంసింప బడింది. ఎప్పుడూ ఏవో గీతల లెక్కలతో మునిగి ఉండే రామానుజన్‌కు వివాహం చేస్తే ఓ దారిలోకి వస్తాడని తల్లిదండ్రులు పెళ్ళిచేశారు. తనకు కావలసిన కాగితాలు, కుటుంబ పోషణ కోసం రామానుజన్ ఉద్యోగాన్వేషణలో పడ్డాడు. తాను తయారు చేసిన నోట్సు చూపి, ఉద్యోగం కోరిన రామానుజన్ ప్రతిభ అర్థం చేసుకోలేక కొందరు, అంతటి మేధావంతుడికి సరిపోయే ఉద్యోగం లేదంటూ కొందరు రామానుజన్‌కు ఉద్యోగం ఇవ్వలేదు. చివరకు మద్రాసు రేవు అధికారి అతని పరిస్థితిని అర్థం చేసుకొని గుమస్తా ఉద్యోగం ఇచ్చాడు.

పరీక్ష తప్పిన బాధకాని, పేదరికంకానీ, నిరుద్యోగంకాని రామానుజన్ లక్ష్యానికి అడ్డుపడలేదు ఉద్యోగంలో చేరినా ఖాళీసమయాల్లో గణిత శాస్త్రంలో చిక్కు ముడుల్ని విప్పే ప్రయత్నాలు సాగిస్తూనే ఉండేవాడు. రామానుజన్ రాసిన అనేక వ్యాసాలను ప్రచురించిన గౌరవం "మేథమేటికల్ సొసైటి" పత్రికకు లభించింది. మొదట్లో ఆయన రచనలు కొన్ని లెక్కలను సాధించే రూపంలో ఉన్నా 1911 లో మాత్రం సుదీర్ఘమైన పరిశోధనావ్యాసం రాసాడు. "బెర్నలి సంఖ్యల కొన్ని లక్షణాలు" అనే పేరిట తరువాత మరిన్ని వ్యాసాలు రాసాడు. ఇండియన్ మేథమేటికల్ సొసైటీ లో ప్రచురితమైన ఆ వ్యాసాలు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జి. హెచ్. హార్డీ దృష్టిని విపరీతంగా ఆకర్షించాయి. ఆయన రామానుజన్‌ను మరింత పరిశోధనాధ్యయనాల కోసం ఇంగ్లాండుకు ఆహ్వానించారు.

1914 ఏప్రిల్ 17న రామానుజన్ ఇంగ్లాండుకు ప్రయాణమయ్యాడు. విపరీతమైన చలి, ఆహారపు అలవాట్లు, ఇంగ్లాండులో ఆయనకు ప్రతికూలతను సృష్టించాయి. అయినా స్వంతంగా వంట చేసుకొంటూ అధ్యయనం చేసేవాడు. రామానుజన్, హార్డీలు అంకెలు వాటి ప్రభావాలపై ఎడతెగని చర్చలు జరిపేవారు. అంకెలతో ఆడుకొనే ఒక గణిత శాస్త్రమేధావిగా ఆయనను హార్డీ గుర్తించాడు. అతని నైపుణ్యాన్ని మరింత ప్రోత్సహించేవాడు. హార్డీతో కలిసి రామానుజన్ ఏడు పేపర్లను, అనేక రచనలను ప్రకటించాడు. అతని ప్రతిభను గుర్తించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం 1916లో అతనికి బి.ఎ. పట్టా ప్రదానం చేసింది. 1917లో రామానుజన్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. పరామర్శ కోసం వచ్చిన హార్డీ తాను వచ్చిన వాహనం నెంబరు 1729 అని రామానుజన్ ఇచ్చిన స్పందనకు ఆశ్చర్యపోయాడు. (1729=103+93,1729=123x13).

©KTBS NOT TO BE REPUBLISHED

1918 ఫిబ్రవరి 28న రామానుజన్ కృషిని గుర్తించి లండన్ రాయల్ సొసైటి సభ్యత్వాన్నిచ్చింది. ఈ పురస్కారం అందుకున్న రెండవ భారతీయుడు రామానుజన్. అదే సంవత్సరము అక్టోబర్ ట్రినిటీ కాలేజీ ఫెలోగా ఎన్నికయ్యారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న మొదటి భారతీయుడు రామానుజన్. బీజగణితంలో అతడి కృషికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. అయిలర్ జాకీబీవంటి ప్రముఖ గణిత శాస్త్రజ్ఞులకు దీటయిన మేధావిగా రామానుజన్ కీర్తింపబడ్డాడు.

క్షయ వ్యాధితో రామానుజన్ క్షీణించడంతో 1919న స్వదేశం చేరుకున్నాడు. అయినా తన పరి శోధన అధ్యయనాన్ని మానలేదు. ఆ సమయంలో మద్రాసు విశ్వవిద్యాలయంవారు పరిశోధనాచార్య పదవిని సృష్టించి, నియమించి గౌరవించారు. క్షయతో పోరాడుతూనే 1920 ఏప్రిల్ 26న రామానుజన్ తుదిశ్వాస విడిచాడు.

రామానుజన్ బీజగణితం, విభాజిక సంస్కృతి, అవిభాజిక సంఖ్యలు మొదలగు విషయాలపై చేసిన నిరంతర పరిశోధనలో కనుగొన్న సిద్ధాంతాలు ఇప్పటికీ కొందరు గణిత శాస్త్రజ్ఞులకు కొరకరాని కొయ్యలుగా వున్నాయి. రామానుజన్ కృషికి, అనన్యసామాన్య ప్రతిభకు గుర్తింపుగా ఆయన శత జయంతిని ప్రపంచ వ్యాప్తముగా 1989 డిసెంబర్ న జరుపుకొన్నారు. అతని స్మృతికి చిహ్నంగా రామానుజన్ అవార్డు నెలకొల్పబడింది. ఒక గణిత శాస్త్ర అధ్యయన సంస్థను నెలకొల్పారు. 1962 డిసెంబర్ 22న భారత ప్రభుత్వం ఒక తపాల బిళ్ళను రామానుజన్ చిత్రంతో ముద్రించింది. గణితశాస్త్ర మేధావిగా పేరొందిన రామానుజన్ 33 సంవత్సరాలకే తనువు చాలించకుండా వుండి వుంటే మరెన్నో గణితశాస్త్ర అద్భుతాలను చూడగలిగే అదృష్టం మనకు దక్కివుండేది.

NOT TO BE REPUBLISHED ©KTBS

## రచయిత్రి పరిచయం :

టి. శాంతాదేవి ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాకు చెందినది. ఈమె ఇరవై ఐదు సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయురాలిగా పని చేసింది. ఈమె బొమ్మలు చేద్దాంరండి, చిట్టి చెల్లాయి, నేనూ బడికి వస్తున్నా, బొమ్మలు చేసి చూద్దామా, విశ్వవిఖ్యాత శాస్త్రవేత్తలు మొదలగు పుస్తకాలను రచించింది. ఈమె రచించిన 'సరి అయిన ఆహారం',' ప్రకృతితో చెలగాటం', 'మాఊరంటే మాకిష్టం' అనే పుస్తకాలు జాతీయ స్థాయిలో బహుమతులందు కొన్నాయి. ఈ పాఠ్య భాగం 'విశ్వవిఖ్యాత శాస్త్రవేత్తలు' అను రచన నుండి సేకరించబడింది.

# అభ్యాసాలు

## I. పదాలకు అర్థాలు.

చిటికెలో = క్షణములో , ముగ్ధులై = సంతోషించి, అంతర్లీనం = దాగివున్న, అసంఘటితం = ఏకంకానిది, విపులీకరించు = వివరించు, అనన్య = అంతులేనిది, కొయ్య = చెక్క

## II. వ్యతిరేక పదాలు.

| | | |
|---|---|---|
| శ్రద్ధ | X | అశ్రద్ధ |
| సంఘటితం | X | అసంఘటితం |
| అనుకూలం | X | ప్రతికూలం |
| ఆరోగ్యం | X | అనారోగ్యం |
| అదృష్టం | X | దురదృష్టం |

## III. ప్రకృతి - వికృతి

| | | |
|---|---|---|
| ముగ్ధ | - | ముగుద |
| ఆశ్చర్యము | - | అచ్చెరువు |
| ప్రజ్ఞ | - | పెగ్గెన |
| యత్నం | - | జతనం |
| ప్రయాణం | - | పయనం |

@KTBS
NOT TO BE REPUBLISHED

## IV. సమాసాలు

1. తల్లి తండ్రులు - తల్లియు మరియు తండ్రి - ద్వంద్వ సమాసం
2. తొమ్మిదిపళ్ళు - తొమ్మిది సంఖ్య అయిన పళ్ళు - ద్విగు సమాసం
3. అసంఘటితం - సంఘటితం కానిది - నఞ్ తత్పురుష సమాసం

## V. సొంత వాక్యాలలో ఉపయోగించండి.

కృషి ; ముగ్ధులై ; ఉద్యోగాన్వేషణ ; విపులీకరించు.

## VI. సంధులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ఉద్యోగ | + | అన్వేషణ | = | ఉద్యోగాన్వేషణ | - | సవర్ణదీర్ఘసంధి |
| విద్య | + | ఆలయం | = | విద్యాలయం | - | సవర్ణదీర్ఘసంధి |
| పరిశోధన | + | ఆచార్య | = | పరిశోధనాచార్య | - | సవర్ణదీర్ఘసంధి |
| మరి | + | ఎన్నో | = | మరెన్నో | - | ఇకారసంధి |

## VII. సందర్భాలను తెలుపండి.

1. "అసలు పళ్ళే పంచకున్నా ఒక్కొక్కరికి పండు వస్తుందా?"
2. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.
3. రెండు క్యూబ్‌ల మొత్తంగా చూపగల అతిచిన్న సంఖ్య.

## VIII. క్రింది ప్రశ్నలకు 1 - 2 వాక్యాలలో జవాబులు రాయండి.

1. 'మ్యాథమేటిక్స్‌డే' ఎందుకు జరుపుకొంటున్నాం?
2. శ్రీనివాస్ రామానుజన్ తల్లి తండ్రులెవరు?
3. ఉపాధ్యాయుడు రామానుజన్ తెలివి తేటలను ఎందుకు ప్రశంసించాడు?
4. రామానుజన్ మద్రాసు యూనివర్సిటీలో ఎఫ్.ఎ పరీక్షలో అనుత్తీర్ణు లెందుకయ్యారు?
5. రామానుజన్‌కు తన తల్లితండ్రులు ఎందుకు పెళ్ళి చేయ పూనారు?
6. రామానుజన్‌కు ఉద్యోగం ఇవ్వడానికి ఎందుకు తిరస్కరించారు?
7. మద్రాసు విశ్వవిద్యాలయం రామానుజన్‌ను గౌరవించిన విధానమెట్టిది?

@KTBS NOT TO BE REPUBLISHED

**IX. క్రింది ప్రశ్నలకు 4 - 5 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. శ్రీనివాస రామానుజన్ ను పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనడానికి కారణాలేవి?
2. తరగతిలో శ్రీరామానుజన్ అడిగిన ప్రశ్నలకు పిల్లలు పగలబడి నవ్వడానికి కారణమేమి?
3. శ్రీనివాస రామానుజన్ కు గణితంపై ఆసక్తి పెరగడానికి కారణమేమి?
4. ''రామానుజన్ చిత్తనోట్సు'' అనుపుస్తకంపై ఎందుకు పరిశోధనలు జరుగుతున్నాయి?
5. రామానుజన్ అంకెలతో ఆడుకునే ఒక గణిత శాస్త్రమేధావిగా ఎలా గుర్తింప బడ్డాడు?

**X. క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.**

1. శ్రీరామానుజన్ బాల్యం, విద్యాభ్యాసము గురించి రాయండి.
2. శ్రీరామానుజన్ మ్యాథమేటిక్స్ లోని సాధనలను తెలుపండి.
3. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంవారు రామానుజన్ ను ఇంగ్లాండుకు ఎందుకు ఆహ్వానించారు?
4. శ్రీరామానుజన్‌ను ఆసుపత్రిలో పరామర్శించడానికొచ్చిన హార్డీ ఆశ్చర్యపోవడానికి కారణమేమి?
5. భారత ప్రభుత్వం శ్రీరామానుజన్‌ను ఏవిధంగా సత్కరించింది?

******

**కార్యాచరణం**

**ఆదర్శవంతమైన వ్యక్తుల ఛాయాచిత్రాలు, జీవిత చరిత్రలను సేకరించి రాయండి.**

Understanding human nature is the highest knowledge, and only by knowing it can we know God. It is also a fact that the knowledge of God is the highest knowledge, and only by knowing God can we understand human nature.

***- Swami Vivekananda***

@KTBS NOT TO BE REPUBLISHED

# 9. శ్రీ కృష్ణ రాయబారము

- తిరుపతి వేంకట కవులు

W9C1A8

[ఉత్తరాభిమన్యుల వివాహానంతరం పాండవులు ఉపప్లావ్యమున ఉండిరి. తమ అర్ధరాజ్యాన్ని తిరిగి పొందే తలపుతో ధౌమ్యుని కౌరవ సభకు రాయబారమంపిరి. తరువాత కౌరవుల వద్దనుండి సంజయుడు రాయబారిగా వచ్చి రాజ్యభాగమిచ్చు ఉద్దేశము దుర్యోధనాదులకు లేదన్నట్లు సూక్ష్మముగ చెప్పిపోయాడు. రాజ్యభాగానికై యుద్ధం చేయక తప్పదని ధర్మరాజాదులు గ్రహించారు. శాంతి ప్రియుడైన ధర్మరాజు ఏదో ఒక విధంగా కౌరవులతో సంధి చేసుకోవడం ఉభయులకు శుభకరమని తలచి శ్రీ కృష్ణుని కౌరవ సభకు దూతగా పంపిన వృత్తాంతమే ప్రస్తుత పాఠ్యాంశం.]

ఈ పాఠ్య భాగం తిరుపతి వేంకటకవులు రచించిన 'పాండవోద్యోగము' అను నాటకమందలి తృతీయాంకమునుండి గ్రహింప బడింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

శ్రీ కృష్ణుడు : (చిఱు నవ్వు నవ్వుచు) మామా! సత్యవతీపౌత్ర! ధృత రాష్ట్రులకును పాండవులకును సంధి గావించి యీ రాజలోకమునెల్ల కాపాడుమని నిన్ను యాచించుటకై పాండవదూతనై నీ యొద్దకు వచ్చితిని.

కం॥ తమ్ముని కొడుకులు సగపా
లిమ్మని రటు, లిష్టపడవయేనియు నైదూ
ళ్ళిమ్మని రైదుగురకు, ధ
ర్మమ్ముగ నీ తోచినట్లు మనుపుము వారిన్.

కం॥ తనయుల వినిచెదవో యీ
తనయులతో నేమియని స్వతంత్రించెదవో
చను మొకదారిని లేదే
ననియగు వంశక్షయంబు నగు కురునాథా!

ఫలితార్థంబు చెప్పితిని.

ధృతరాష్ట్రుడు : అల్లుడా! వాసుదేవా! సర్వమెఱింగియు నన్ను నెపపెట్టు చున్నావు.

ఆ॥ గ్రుడ్డి నగుటచేత గొంత కాలంబేలె
బుడమి  బాండురాజు; కొడుకు లిప్పు
డేలుకోదొడంగి రీకారణంబున
గ్రుడ్డిదయ్యె మాటగూడ నాకు


NOT TO BE REPUBLISHED
@KTBS

విదురుడు : అన్నా! నిన్న శ్రీకృష్ణుని రాక విని పరమానందము నంది యయ్యనఘున కదియిచ్చెద నిదియిచ్చెద నని యు ప్పొంగితివి కదా! ఈ యైదూళ్ళను నతనికే యిచ్చితిననుకొని యీకయ్య మాపరాదా! మన కిట్టి సమయము మఱల తటస్థింపదు సుమా! యోచించు కొనుము.

ధృత : (వినీ వినని యట్లూర కుండును).

కృష్ణుడు : ఎఱగుదునైనను బెద్దవాడవని విన్నవించితిని. నీయోపిన కొలది చెప్పి చూడుము. వారిచే శుశ్రూషనే చేయించు కొనెదవో, సంగరమునే చేయించు కొనెదవో యది నీయందున్నది. ఇందులకు నందులకును వారు సంసిద్ధులై యున్నారు.

ధృత : వాసుదేవా! నాయోపినంత నీయెదుటనే యుపదేశించెద.

కర్ణుడు : నంద నందనా! అధిక ప్రసంగము గావించుటకు బ్రాజ్ఞులొప్పరు. దూతవై వచ్చినవాడవు నీవక్తవ్యాంశమేదో చెప్పుకొనుము.

భీష్ముడు : (కోపముతో) ఓయీ! సూత పుత్రా! నందనందమని మాటటుంచుము. నీకీ యధిక ప్రసంగమునకై యెవ్వరధికార మొసంగిరి.

కం॥ చెప్పదొరకొన్న విషయం
బొప్పో! తప్పో! ముగింపకుండగ నడుమన్
దప్పనుట తగునె సభలో
నెప్పుడు గురునంత వానికేనియు గుమతీ!

ద్రోణుడు : రాధేయా! శ్రీ కృష్ణుడు ధృతరాష్ట్రుని పాపమునకు గారణము చెప్పనే చెప్పినాడు. మఱియు జెప్పవలసిన జెప్పగలడు. నడుమ నీకీదుందుడుకెందులకు?

కర్ణుడు : (ఎకసక్కెముగా) ఓ కుంభసంభవా! ముదిమిచే మది తప్పిన గాంగేయునితో పాటు నీకును మతిపోయెనా యేమి?

శా॥ కూడుం గుడ్డయొసంగి బ్రోచు విభు నొక్కండెవ్వడో వచ్చి దూ
ఱాడం జూచుచు ఊరకుండుటకు ద్రోణాచార్యుడో భీష్ముడో
కాడీ కర్ణుడు, లోననొండు బయటొ క్కండూహలేకుండ నా
తోడం బ్రాణములైన వీడుటకు, వీడున్నాడు సిద్ధంబుగన్.

NOT TO BE REPUBLISHED ©KTBS

అశ్వత్థామ : ఓయీ! రాధేయా! సుయోధన దయాసంపాదితాంగదేశ సామ్రాజ్య ధౌరేయా! సేవకుడవగు నీకుచితంబులగు ధర్మంబులు భీష్మాదులకు గూడ నుపదేశించుచున్నావు. న్యాయపక్ష పాతులకు ప్రభు చిత్తాను సరణంబనావశ్యకము.

ధృత : తండ్రీ గురునందన! మనమందఱము గార్యార్థియై వచ్చిన వాసుదేవు నావలకు బంపు యోజ యోజింపవలయును గదా! మీకీ యకారణ పరస్పర కలహములేల? రాధేయ! నీవిక సమాదేయ వాక్యంబులకై ప్రయత్నింపుము. పెద్దవాడనని యయిన మీరెల్లరు నావిన్నపము చెల్లింపుడు. (చేతులు సాచి వెదుకుచు) మా సుయోధనుడెక్కడ? నాయనా! దగ్గరకు రమ్ము.

(దుర్యోధనుడు తండ్రి యొద్ద గూర్చుండును). కుమారా! (చేతులతో దగ్గఱకు దీసికొని) అయ్యనఘు మాటలు నిరాకరింపక ప్రత్యుత్తరము చెప్పుము.

దుర్యోధనుడు : నేడు క్రొత్తలేమున్నవి? వెనుక సంజయుడు చెప్పిన మాటలే యీతడును జెప్పును. అందులకు నేనంగీకరింపనని యెఱుగని వారెవ్వరు?

ధృత : తండ్రీ అట్లు కాదు. భీష్మద్రోణ కృపాశ్వత్థామ ప్రభృతులగు మన మహారథికులందఱు సంధి కొడంబడుటయందు కృత నిశ్చయులై యున్నారు, వారైనను.

శా॥ ఐదూళ్ళిచ్చిన జాలుమా - కనిరట న్యాయంబుగా నేల దా
యాద ద్వేషము? మేటి సంగరము సేయంజాలుదే? నీకు "గ
ర్ణాదుల్ గల్గభయంబికేల?" యను ధైర్యంబుండె గాబోలు నే
డేదీ! తెల్పుము కవ్వడిం దొడరు వారెవ్వారొ? నాముందఱన్.

గాంధారి : కుమారా! మీ తండ్రిమాటలు వినుము. పెక్కు దేశంబులుండగా నైదూళ్ళు వారికిచ్చినంతనే నీకు గొదవయగునా? పెద్దల మాటలేల నిరాకరించెదవు? లోభంబుడిగి మీరును మీరును బంచి కుడుచుట శ్రేయస్కరంబు. మమ్ము దుట్టతుదకు దిక్కుమాలిన వారిగా నొనర్పకుము. పెద్దలమాట విని బ్రతుకుము.

దుర్యో : తల్లిదండ్రులారా! మీరు చెప్పవలసినవారు కావున జెప్పితిరి. కాని వారు బలవంతులై మమ్ముం జెనకుదురని కలలోనైనను దలంపకుడు.

గాంధారి : తండ్రీ! వాయునందనుండు జరాసంధ హిడంబ కీచకులం జంపెనని విన్న నాటనుండియు నాకడుపు బగ్గుబగ్గున మండుచునేయున్నది. మీ సహాధ్యాయులై దుగురిలో నొక్కని చేతం దక్కిన నల్వురుం జావగలరని మీ గురుండు శపించెనని కూడ వినియుంటిని. అందు భీమసేనుని చేతంబడుటకు నీవొక్కడవ మిగిలియుంటివి. కావున సంధి గావించుకొని నీప్రాణంబులు నిలుపుకొని మమ్మీ దుఃఖపారావారముం దాటింపుము.

దుర్యో : తల్లీ! కుడిచి కూర్చుండక యేల యిట్లమంగళ వాక్యము లాడెదరు?

ధృత : (నిట్టూర్పుపుచ్చి) దేవీ! గాంధార రాజపుత్రీ!

తే॥ కుంతి కొడుకులు తుదకింత కూడొసంగ
బ్రతుకుమని వ్రాసెగాబోలు బ్రహ్మనొసట
బ్రతుక నీయడు వీడొక్క సుతుని నేని
ముసలివాండ్రకు గేలూత యొసగు కొఱకు. (గాంధారి తొడపై మూర్ఛిల్లును)

గాంధారి : (పైట కొంగుతో విసురుచు) తండ్రీ దుర్యోధన! కుమార దుశ్శాసన! కుడువనా! ముడువనా! కాలము తీఱిన ముదుసలులకు మాకేమి కావలయునురా? ఏమి చెప్పినను మీ బాగుకొఱకే కదా! మీ శుభోచ్ఛ్రయము జూచుచు నిక గొన్ని దినంబులు బ్రతుక దలచిన తల్లిదండ్రుల నేడే గతాసులం జేయు చున్నారు! (ఏడ్చుచు మూర్ఛిల్లును)

©KTBS NOT TO BE REPUBLISHED

విదురుడు : సుయోధనా! సభాముఖంబునం గార్యాకార్య విచారంబుసేయుము. సంధికి నంగీకరింతువేని సంఘమరణంబు తప్పుటయు, నీ మనోరథంబు సఫలంబగుటయు గూడ దటస్థించు.

భీష్ముడు : దుర్యోధనా! విననేర్చితివేని యీ విదురుని పలుకులు లెస్స పలుకులు.

ద్రోణా : గాంధారేయ ప్రథమ! ఏము పాండవుల యెడలగాని మీయెడగాని భిన్నాభిప్రాయులము కాము. భీమార్జునుల బలంబెఱింగి యున్నవార మగుటచే నిట్లు చెప్పు చుంటిమి.

దుర్యో : (సానునయముగా నంజలి బంధించి) ధనుర్నిగమ పారావార పారీణ ! కుంభ సంభవా!

కం॥ చచ్చెదమో! రిపువీరుల
ద్రచ్చెదమో! యెవ్వడెఱుగు? రాదలచినచో
వచ్చియనిసేసి ధైర్యం
బెచ్చించుచు బగఱనొంచు మిదె ప్రార్థింతున్.

కృష్ణుడు : కుంభపౌత్ర! కృపాచార భాగినేయ! కించిత్కాల మోపిక చేయుము. అందఱము పోవచ్చును. (దుర్యోధనునితో) బావా! నీ కొల్వుకూటము క్రమముగా రణకూట మగుచున్నది. పదుగురుండగనే నా చెప్పబోవు వల్కులు గూడ నాలింపుము.

* ఉ॥ చెల్లియొ చెల్లకో తమకు జేసిన యెగ్గులు సైచి రందఱుం
దొల్లి గతించె, నేడు నమ దూతగ బంపిరి సంధిసేయ నీ
పిల్లలు పాపలుం ప్రజలు పెంపు వహింపగ బొందు సేసెదో!
యెల్లి రణంబు గూర్చెదవొ! యేర్పడ జెప్పుము కౌరవేశ్వరా!

చ॥ అలుగుటయే యెఱుంగని మహామహితాత్ముడజాత శత్రుడే
యలిగిన నాడు సాగరములన్నియు నేకముగాక పోవు క
ర్ణులు పదివేవురైన నని నొత్తురు చత్తురు రాజరాజ! నా
పలుకులు విశ్వ సింపుము విపన్నుల లోకుల గావుమెల్లరన్

NOT TO BE REPUBLISHED @KTBS

శా॥ జెండాపై కపిరాజు ముందు సితవాజి శ్రేణియుంగూర్చి నే
దండంబుంగొని తోలుస్యందనము మీద న్నారి సారించుచుం
గాండీవంబు ధరించి ఫల్గుణుడు మూకం జెండుచున్నప్పుడొ
క్కండు న్నీమొఱనాలకింపడు కురుక్ష్మానాథ! సంధింపగన్

శా॥ సంతోషంబున సంధి చేయుదురె; వస్త్రం బూడ్చుచో ద్రౌపదీ
కాంతం జూచిననాడు చేసిన ప్రతిజ్ఞల్ దీర్ప భీముండు నీ
పొంతన్నీ సహజన్ము రొమ్ము రుధిరమ్ము ద్రావు నాడైన, ని
శ్చింతం దర్గదయుం ద్వదూరు యుగమున్ ఛేదించు నాడేనియున్ !

దుర్యో : మీ నిశ్చితాభిప్రాయమును తెలియ జేయుడు.

**కవుల పరిచయం :**

ఆధునికాంధ్ర కవులలో దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి అను వీరిరువురు జంటకవులుగా ప్రసిద్ధి గాంచిరి. ఆంధ్ర సాహిత్యంలో అనేక పద్యకావ్యాలు, నాటకాలు రాసిన కీర్తి వీరికి దక్కింది. అష్టావధాన, శతావధానాలు జంటగా అతి సమర్థ వంతంగా నెరపి, ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించి తమ ఆశుకవితాప్రావీణ్యంతో ఒక ప్రత్యేక యుగాన్నే స్థాపించారు.

భారత కథనంతటిని పాండవ జననము, పాండవ రాజసూయము, పాండవోద్యోగము, పాండవ విజయము, పాండవాశ్వమేధము మొదలైన నాటకాలుగా రచించారు. ముద్రారాక్షసం, మృచ్ఛకటికము, బాలరామాయణాది సంస్కృత నాటకాలను, దేవీభాగవతాన్ని ఆంధ్రీకరించారు. శ్రవణానందం, బుద్ధచరిత్ర మొదలైన కావ్యాలు రచించారు. ఆంధ్ర కవితకు ప్రాణం పోశారు.

ఆధునిక కవులలో కొంతమంది తాము తిరుపతి వేంకటకవుల శిష్యులమని చెప్పుకొనుటకు గర్వపడుతూ ఉంటారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వేంకటశాస్త్రి గారిని ప్రథమ ఆస్థానకవిగా నియమించి గౌరవించింది.

## అభ్యాసాలు

**కొత్తపదాలు**

వృత్తాంతం, దూత, అనఘుడు, ప్రాజ్ఞులు, దుందుడుకు, ధౌరేయుడు, విన్నపము, శ్రేయస్కరము, సహాధ్యాయులు, పారావారము, కుంభసంభవుడు, సాగరము, ఆలకింపుము.

© KTBS NOT TO BE REPUBLISHED

## I పదాలకు అర్థాలు

కయ్యము = యుద్ధము; ఓపిన కొలది = శక్తి కొలది; ప్రాజ్ఞులు = తెలిసిన వారు; దొరకొను = యత్నించు; దుందుడుకు = గర్వము (మిక్కిలితొందర); ధౌరేయుడు = శ్రేష్ఠుడు; పారావారము = సముద్రము; విపన్నుడు = ఆపదలోవున్నవాడు; కౌటిల్యము = కపటము; శుశ్రూష = సేవ; వక్తవ్యము = చెప్పదగినది; దూరాడు = నిందించు; తొడరు = ఎదురించు; ప్రాజ్ఞుడు = బ్రాహ్మణుడు; రుధిరము = రక్తము.

## II వ్యుత్పత్త్యర్థాలు

1. వాసుదేవుడు : వసుదేవుని కుమారుడు (శ్రీకృష్ణుడు)
2. కుంభసంభవుడు : కుండనుండి పుట్టినవాడు (ద్రోణుడు)
3. అజాత శత్రువు : శత్రువులు లేనివాడు (ధర్మరాజు)
4. ఫల్గునుడు : ఫల్గుణ నక్షత్రమున పుట్టినవాడు (అర్జునుడు)
5. పార్థివుడు : పృథివికి ప్రభువు (రాజు)

## III నానార్థాలు :

1. రాజు = ప్రభువు, చంద్రుడు
2. ఉత్తరము = జాబు, జవాబు, ఒకదిక్కు
3. ఎగ్గు = కీడు, అవమానము, దోషము
4. నారి = వింటిత్రాడు, స్త్రీ, నరము
5. పాలు = క్షీరము, భాగము, వశము

## IV వ్యతిరేక పదాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. సుమతి | X | కుమతి | 2. | బలుడు | X | దుర్బలుడు |
| 3. శాపము | X | వరము | 4. | ఉత్కృష్టము | X | నికృష్టము |
| 5. ఉపయోగము | X | నిరుపయోగము | 6. | ఆవశ్యకము | X | అనావశ్యకము |
| 7. సఫలము | X | విఫలము | 8. | మిత్రుడు | X | శత్రువు |

## V ప్రకృతి - వికృతి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. వంశం | - | వంగడం | 2. | విష్ణువు | - | వెన్నుడు |
| 3. ప్రతిజ్ఞ | - | ప్రతిన | 4. | సంతోషం | - | సంతసం |
| 5. పృథివి | - | పుడమి | 6. | కృష్ణుడు | - | కన్నుడు |

© KTBS NOT TO BE REPUBLISHED

## VI సంధులు

1. ఫలితార్థము - ఫలిత + అర్థము → సవర్ణదీర్ఘసంధి
2. కార్యార్థి - కార్య + అర్థి → సవర్ణదీర్ఘసంధి
3. సహాధ్యాయులు - సహ + అధ్యాయులు → సవర్ణదీర్ఘసంధి
4. కౌరవేశ్వర - కౌరవ + ఈశ్వర → గుణసంధి
5. లోకోత్తరుడు - లోక + ఉత్తరుడు → గుణసంధి
6. ప్రత్యుత్తరము - ప్రతి + ఉత్తరము → యణాదేశ సంధి
7. తుట్ట తుదకు - తుదకు + తుదకు → ఆమ్రేడిత సంధి
8. నిట్టూర్పు - నిడు + ఊర్పు → ద్విరుక్తటకార సంధి
9. అయ్యనఘు - ఆ + అనఘు → త్రిక సంధి

## VII సమాసాలు

1. పరమానందం - అధికమైన ఆనందం → విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
2. తల్లిదండ్రులు - తల్లియును, తండ్రియును → ద్వంద్వ సమాసం
3. భీమార్జునులు - భీముడును, అర్జునుడును → ద్వంద్వసమాసం
4. యథా శక్తి - శక్తియున్నంతవరకు → అవ్యయీభావ సమాసం

## VIII రూపాంతరాలు

1. వేడుక - వేడ్క
2. గుఱుతు - గుర్తు
3. పలుకు - పల్కు
4. బ్రతుకు - బదుకు

## IX వివరణలు :

పాండవులు ధృతరాష్ట్రున్ని కోరిన ఐదూళ్ళు

1. ఇంద్ర ప్రస్థము
2. వృకప్రస్థము
3. జయంతము
4. వారణావతము
5. కౌరవులకు ఇష్టమొచ్చిన ఏదేని ఒక ఊరు

@KTBS NOT TO BE REPUBLISHED

**X కింది సందర్భాలు వివరించండి.**

1. నీతోచినట్లు మనుపుము వారిన్.

2. గ్రుడ్డిదయ్యె మాటగూడ నాకు.

3. నీకీ యధిక ప్రసంగమునకై యెవ్వరధికార మొసంగిరి?

4. నడుమ నీకీ దుందుడుకెందులకు?

5. ఏమి చెప్పినను మీ బాగు కొఱకే గదా!

**XI కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. కర్ణుడు కృష్ణుని ఏమని ఆక్షేపించెను?

2. ధృతరాష్ట్రుడు కుమారునికి చెప్పిన హితోక్తులేవి?

3. అశ్వత్థామకు కర్ణునిపై కోపము కలుగుటకు కారణమేమి?

4. భీష్మద్రోణులు కర్ణునేమని మందలించిరి?

5. దుర్యోధనునికి తల్లి చేసిన హితోపదేశమేమి?

**XII కింది ప్రశ్నలకు పది వాక్యాలకు మించకుండా జవాబులు రాయండి.**

1. దుర్యోధనునికి తల్లి దండ్రులు చెప్పిన హితవచనములేవి?

2. శ్రీకృష్ణుడు కౌరవ సభలో పల్కిన పలుకులను తెల్పండి.

**XIII విద్యార్థులకు సూచనలు.**

నాటకాలంటే ఏమో తెలుసుకోండి.

హరిశ్చంద్ర, కృష్ణకుచేల మొదలగు నాటకాలను సేకరించి చదవండి.

**XIV ఉపాధ్యాయులకు సూచనలు.**

విద్యార్థులకు మరికొన్ని నాటకాలను పరిచయం చేయండి.

మీ పాఠశాలలో కొన్ని నాటకాలను విద్యార్థులచే వేయించండి.

**XV కార్యాచరణం**

ఈ నాటకమునందలి పాత్రదారుల ఛాయాచిత్రాలు మరియు వారి వృత్తాంతాలను క్లుప్తంగా తెలపండి.

******

NOT TO BE REPUBLISHED ©KTBS

# 10. క్రీడలు

V2W2R1

("వినారోగ్యం వృథా అఖిలం ఆరోగ్యం వినాసర్వమపి వ్యర్థమేవ'' అన్నారు పెద్దలు. దేహం ఆరోగ్యంగా ఉంటే మనస్సుకూడా ఆరోగ్యంగావుంటుంది. దేహారోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం చాలా అవసరం. ఆటలు వ్యాయామాన్ని సమకూర్చుటయే కాక వినోదాన్ని కూడా కలిగిస్తాయి. తద్వారా మనోల్లాసం కలుగుతుంది ).

ఆటల వలన క్రమశిక్షణ, పరస్పర సహకారం, సంఘీభావం, సమయస్ఫూర్తి, శారీరక - మానసిక దారుఢ్యం, శ్రమశక్తి, కష్టసహిష్ణుత, సహన స్వభావం మొదలైన మానవోచిత గుణాలు అలవడుతాయి. కనుక ముఖ్యంగా యువత క్రీడల వైపు దృష్టి సారించి తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవాలి. బలోపేతమైన జాతిగా రూపొందాలి.

క్రీడలు స్త్రీ, పురుషులు కలసి ఆడుకొనేవి కొన్ని, స్త్రీలు వేరుగా, పురుషులు వేరుగా ఆడుకొనే ఆటలు కొన్ని. దేహబలంతో ఆడుకొనేవి కొన్ని. బుద్ధిబలానికి పరిమితమైన ఆటలు కొన్ని ఉన్నాయి. చెడుగుడు, బిల్లంగోడు, అచ్చుకగాయలు, చెమ్మ చెక్క, క్యారమ్స్, పులిజూదం, వైకుంఠపాళి మొదలైన ఆటలు బుద్ధి బలానికి చెందినవి.

ఈ నాడు ప్రపంచంలో అత్యంత ఆకర్షణీయమైనది, ప్రజాభిమానాన్ని అమితంగా చూరగొన్న క్రీడ క్రికెట్. దానితోపాటు హాకీ, టెన్నీస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్ బాల్ మొదలైన క్రీడలు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆటలు. ఏరకం ఆటకైనా స్పష్టమైన నియమ నిబంధనలుంటాయి. కొన్నింటికి జాతీయ సూత్రాలు, మరికొన్నింటికి అంతర్జాతీయ సూత్రాలుంటాయి. ఈ సూత్రాలను ఆధారం చేసుకొని ఆయా క్రీడలు అభివృద్ధి చెందుతాయి.

రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య, దేశాలకు దేశాలకు మధ్య, ఖండాలకు ఖండాలకు మధ్య జరిగే క్రీడోత్సవాలు జాతీయతా భావానికి, మానవతాదృష్టికి, స్నేహ సంబంధాలకు వేదికలు అని చెప్పవచ్చు. అందువల్లనే గ్రామీణ, జిల్లా స్థాయిలోను అంతర్రాష్ట్రీయంగాను కూడా ఈ పోటీలు సుహృద్భావ వాతావరణంలో నిర్వహింపబడుతున్నాయి.

ప్రభుత్వమేగాక పలుస్థానిక సంస్థలు కూడా తమ తమ ప్రాంతాల్లో క్రీడలను నిర్వహిస్తూ వాటిని ప్రోత్సహిస్తున్నాయి. కొందరు వ్యాపారవేత్తలు, ప్రముఖులు కూడా తమ కుటుంబ సభ్యుల స్మృత్యర్థం క్రీడల్ని నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఆసియాడ్ వంటి జాతీయ క్రీడలు జాతిని సమైక్య పరచగా, ఆఫ్రో-ఏషియన్ ఒలంపిక్స్ వంటి ఖండాంతర క్రీడలు ఖండాలను దగ్గర చేస్తు ప్రపంచీకరణకు బాటలు వేస్తున్నవి. ముఖ్యంగా ఆసియా క్రీడలు ఇప్పటికి మనదేశంలో రెండు పర్యాయాలు నిర్వహింపబడగా తొలిసారి ఆఫ్రో-ఏషియన్ క్రీడలు మన రాష్ట్ర రాజధానిలో అంతర్జాతీయ ప్రమాణాలతో అంగరంగ వైభవంగా నిర్వహింపబడ్డాయి. ఇది మన రాష్ట్రానికే గర్వకారణం అయిన విషయం. ఇక కామన్వెల్తు క్రీడలు, జాతీయ క్రీడలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

క్రీడలు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సాంప్రదాయిక విశేషాలు పరస్పరం తెలియజేయడం, సుహృద్భావధోరణిని, ఇచ్చి పుచ్చుకునే స్నేహ భావాన్ని. శాంతి సామరస్యాలను పెంపొందిస్తాయి. ఇవి శత్రు భావనను దూరం చేసి శాంతికి బాటలు వేస్తాయి అనడానికి ఇటీవల భారత్ - పాక్ దేశానికి ప్రతిపాదించిన క్రీడా సంబంధ ఒప్పందాలే నిదర్శనం. ఈ కారణంగా భారత్ - పాక్ దేశాల మధ్య క్రీడా సంబంధాలు పునరుద్ధరించడానికి తగు చర్యలు ప్రారంభమైనాయి.

పూర్వం రెండు దేశాలు రక్తపాతం లేకుండా ఎలాంటి కష్టనష్టాలు లేకుండా ఒకదానినొకటి జయించడానికి కోడి పందాలు, మల్ల యుద్ధం, ముష్ఠియుద్ధం లాంటివే కాకుండా ఇతర క్రీడలను కూడా ఆధారం చేసుకునే వారట. దీన్ని బట్టి క్రీడలకున్న ప్రాముఖ్యం, ప్రాధాన్యం అర్థమౌతున్నది.

ఇంతటి మహోన్నత లక్ష్యాలు గల క్రీడలను పాఠశాలస్థాయినుండి ప్రారంభించి మంచి ప్రోత్సాహాన్నివ్వాలి. క్రీడా సంబంధమైన ప్రతిభా పత్రాలను, పతకాలను కూడా ఉన్నత విద్యా ఉద్యోగ అవకాశాలుగా గుర్తించాలి. ప్రభుత్వం క్రీడారంగానికి అధికంగా నిధులు మంజూరు చేయాలి. చక్కని ప్రమాణాలుగల క్రీడా మైదానాలు, ఆట వస్తువులు పేద క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించాలి. ప్రసార సాధనాలు కూడా గ్రామీణ స్థాయి క్రీడా కారులను, వారి ప్రతిభను, ఆర్థిక స్థితిగతులను తమ మీడియా ద్వారా ప్రముఖ సంస్థలకు, ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి.

మనదేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ప్రముఖ క్రీడాకారులెందరో ఉన్నారు. గవాస్కర్, కపిల్‌దేవ్, అజరుద్దీన్, లక్ష్మణ్, సచిన్ టెండ్యూల్కర్, రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే, వీరేంద్ర సెహ్వాగ్, పి.టి. ఉష, రమేష్ కృష్ణన్, సైనా నెహ్వాల్, సానియా మీర్జా, మహేష్ భూపతి, కోనేరు హంపి, విశ్వనాథన్ ఆనంద్, లియాండర్ పేస్, కరణం మల్లేశ్వరి, అశ్వనీనాచప్ప, మహేంద్రసింగ్ ధోని, అభినవ్ బింద్రా, విజయ్ అమృత రాజ్ మొదలైన ప్రఖ్యాత క్రీడాకారులెందరికో పుట్టినిల్లు మన భారతదేశం. ఒలంపిక్ క్రీడల్లో అసమాన ప్రతిభను కనబరచి పదకాలను సాధించిన ఆటగాళ్ళు మనకున్నారు. తగిన ప్రోత్సాహం లేక అజ్ఞానంగా మరుగున పడిన క్రీడాకారులెందరో ఉన్నారు. వారిని వెలికి తీసికొచ్చి, ప్రోత్సాహమిచ్చి, క్రీడారంగాన్ని వెలుగులతో నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

క్రీడాకారులు కూడా జాతీయతకు, శాంతి స్థాపనకు పట్టుకొమ్మలై దేశాభివృద్ధికి దోహద పడతాయనే ఉద్దేశంతోనే ఆడాలి. కనుక క్రీడలు ప్రాంతీయంగా, జాతీయంగా అంతర్జాతీయంగా ఎలా నిర్వహించినప్పటికీ అవి క్రీడా స్ఫూర్తిని మరింత పెంచేలా జాగ్రత్తవహించాలి. ఆరోగ్యకర, అహింసాయుత వాతావరణంలో జాగరూకతతో నిర్వహించాలి. ఏవిధమైన అవినీతికీ, పక్షపాతానికి తావులేని కుటిల రాజకీయాలకు చోటివ్వని రీతిలో దేశప్రతిష్ఠను పెంచేలా నిర్వహించాలి.

క్రీడలు వ్యక్తినీ, దేశాన్నీ బలోపేతం చేస్తాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

# అభ్యాసాలు

## I కొత్తపదాలు

సంఘీభావం, కష్టసహిష్ణుత, సుహృద్భావం, స్మృత్యర్థం, జాగరూకత.

## II పదాలకు అర్థాలు

దార్ఢ్యం = పటుత్వం, బలం; స్మృత్యర్థం = జ్ఞాపకార్థం; నిదర్శనం = ఉదాహరణ; పట్టుగొమ్మ = నిలయం, ఆధారం.

## III సంధులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| దేహారోగ్యం | - | దేహ | + | ఆరోగ్యం | - | సవర్ణదీర్ఘసంధి |
| బలోపేత | - | బల | + | ఉపేత | - | గుణసంధి |
| క్రీడోత్సవాలు | - | క్రీడ | + | ఉత్సవాలు | - | గుణసంధి |
| స్మృత్యర్థం | - | స్మృతి | + | అర్థం | - | యణాదేశసంధి |
| మహోన్నత | - | మహా | + | ఉన్నత | - | గుణసంధి |
| దేశాభివృద్ధి | - | దేశ | + | అభివృద్ధి | - | సవర్ణదీర్ఘసంధి |

## IV సమాసాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. మనోల్లాసం | - | మనస్సుకు ఉల్లాసం | - | షష్ఠీ తత్పురుషం |
| 2. శక్తి సామర్థ్యాలు | - | శక్తియును, సామర్థ్యమును | - | ద్వంద్వ సమాసం |
| 3. శాంతి సామరస్యాలు | - | శాంతియును సామరస్యమును | - | ద్వంద్వ సమాసం |
| 4. ముష్టి యుద్ధం | - | ముష్టితో యుద్ధం | - | తృతీయా తత్పురుషం |
| 5. కష్టనష్టాలు | - | కష్టమును, నష్టమును | - | ద్వంద్వ సమాసం |
| 6. ఉన్నత విద్య | - | ఉన్నతమైన విద్య | - | విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం |
| 7. ఆటవస్తువులు | - | ఆటకొఱకు వస్తువులు | - | చతుర్థీ తత్పుతుష సమాసం |

@KTBS NOT TO BE REPUBLISHED

**V కింది పదాల్లో సరైనదాన్ని గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఖండం | ఖంఢం | కంఢం | కండం |
| 2. | దుష్టి | దృష్టి | దృష్ఠి | దుష్ఠి |
| 3. | సంబందం | సంభందం | సంబంధం | సంభంధం |

**VI సొంత వాక్యాల్లో రాయండి.**

1. క్రమ శిక్షణ
2. పరస్పర సహకారం
3. అంగరంగ వైభవం
4. కష్టనష్టాలు
5. పట్టుగొమ్మలు

**VII ఖాళీలను పూరించండి.**

1. దేహారోగ్యాన్ని కాపాడుకోవడానికి ____________ అవసరం.
2. ప్రభుత్వం క్రీడారంగానికి అధికంగా నిధులు ____________ చేయాలి.
3. పేద క్రీడాకారులకు ____________ సహాయం అందించాలి.
4. ప్రజాభిమానం అమితంగా చూరగొన్న క్రీడ ____________
5. క్రీడాకారులెందరికో ____________ మన భారతదేశం.

**VIII వ్యతిరేక పదాలు**

1. అరోగ్యం X అనారోగ్యం
2. ఉత్సాహం X నిరుత్సాహం
3. శత్రువు X మిత్రుడు
4. నీతి X అవినీతి

**IX కింది ప్రశ్నలకు ఒకటి రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

@KTBS NOT TO BE REPUBLISHED

1. ఆరోగ్యం గూర్చి పెద్దలు ఏమన్నారు?

2. వ్యాయామము వలన మనిషికి కలిగే లాభమేమి?

3. క్రీడలు శత్రుభావనను దూరం చేసి శాంతికి బాటలు వేస్తాయనడానికి నిదర్శనం తెల్పండి.

4. క్రీడలు వేటిని బలోపేతం చేస్తాయి?

5. ఆసియాడ్ క్రీడలు మనదేశంలో ఎన్ని పర్యాయాలు నిర్వహించారు?

## X కింది ప్రశ్నలకు మూడు /నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి

1. ఆటలవలన ఏర్పడే మానవోచిత గుణాలు ఏవి?

2. ప్రభుత్వం క్రీడారంగాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలేవి?

3. క్రీడలు దేనికి వేదికలని చెప్పవచ్చు?

## XI విద్యార్థులకు సూచనలు

ఆసియాడ్, ఒలంపిక్ క్రీడల గురించి ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకోండి. గ్రామీణ స్థాయిలోని క్రీడలలో పాల్గొనండి

## XII ఉపాధ్యాయులకు సూచనలు

ఆసియాడ్, ఒలంపిక్ క్రీడల గురించి విద్యార్థులకు తెలియ జేయండి.

## XIII కార్యాచరణం

ఇటీవల జరిగిన ఆసియా క్రీడలలో ఏవైన పది క్రీడల స్వర్ణ విజేతలను, వారు ఏ దేశానికి చెందినవారో సేకరించి రాయండి.

******

@KTBS NOT TO BE REPUBLISHED

## విభక్తులు

పదానికి పదానికి మధ్య సంబంధాన్ని, కలిగించేవే విభక్తులు ఆ విభక్తుల్ని తెలిపేవే ప్రత్యయాలు.

విభక్తులు - ప్రత్యయాలు

1. ప్రథమా విభక్తి - డు, ము, వు, లు
2. ద్వితీయా విభక్తి - నిన్, నున్, లన్, కూర్చి గురించి
3. తృతీయా విభక్తి - చేతన్, చేన్, తోడన్, తోన్
4. చతుర్థీ విభక్తి - కొరకున్, కై
5. పంచమీ విభక్తి - వలనన్, కంటెన్, పట్టి
6. షష్ఠీ విభక్తి - కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్
7. సప్తమీ విభక్తి - అందున్, నన్
8. సంబోధనా ప్రథమా విభక్తి - ఓ, ఓయి, ఓరి, ఓసి

******

## కాలాలు

కాలాలు 3 రకాలు. అవి :

1. భూతకాలము
2. వర్తమాన కాలము
3. భవిష్యత్ కాలము

1. భూతకాలం :

జరిగిపోయిన పనిని గురించి తెలిపేదానిని భూతకాలం అని అంటారు.

ఉదా : రాజు బడికి వెళ్ళాడు.

2. వర్తమాన కాలం :

ప్రస్తుతము జరుగుతున్న పనిని గురించి తెలిపే దానిని 'వర్తమాన కాలం' అంటారు.

ఉదా : రాజు బడికి వెళ్ళుతున్నాడు.

3. భవిష్యత్ కాలం :

జరగబోయే పనిని గురించి తెలిపేదానిని 'భవిష్యత్ కాలం' అని అంటారు.

ఉదా : రాజు బడికి వెళ్తాడు.

@KTBS NOT TO BE REPUBLISHED

# అనుబంధం

## తెలుగు వ్యాకరణం

సంధి : పూర్వ పరస్వరాలకు పరస్వరం ఏకాదేశం కావడం సంధి.

## సంస్కృత సంధులు

1. సవర్ణదీర్ఘసంధి :

అ, ఇ. ఉ, ఋ లకు అవే అచ్చులు పరమైతే దీర్ఘమేకాదేశమవుతుంది.

సవర్ణాలు అంటే సమానమైన వర్ణాలు 'అ' వర్ణానికి 'అ', 'ఆ' లు సవర్ణాలు అలాగే తక్కినవి.

కింది ఉదాహరణలో తెలిపిన విధంగా సవర్ణాలు పరమైనపుడు దీర్ఘం ఏకాదేశంగా వస్తుంది.

రామ + ఆలయం = రామాలయం (అ + ఆ = ఆ)

శత + అబ్దం = శతాబ్దం (అ + అ = ఆ)

మహా + అబ్ధి = మహాబ్ధి (ఆ + అ = ఆ)

మహా + ఆత్ములు = మహాత్ములు (ఆ + ఆ = ఆ)

అలాగే మిగిలిన వర్ణాలు పై విధంగా వస్తుంటాయి.

లక్ష్మీశుడు - లక్ష్మి + ఈశుడు

కవీంద్ర - కవి + ఇంద్ర

భానూదయం - భాను + ఉదయం

పితౄణం - పితృ + ఋణం

2. గుణసంధి :

"అ, ఆ" అనే అచ్చులకు ఇ, ఉ, ఋ, లు పరమైతే క్రమంగా ఏ, ఓ, అర్ లు ఏకాదేశంగా వస్తాయి. (ఏ, ఓ, అర్‌లను గుణాలని అంటారు).

ఉదా :

రామేశ్వరం - రామ + ఈశ్వరం (అ + ఈ = ఏ)

ఉపేంద్ర - ఉప + ఇంద్ర (అ + ఇ = ఏ)

© KTBS NOT TO BE REPUBLISHED

| | | | | |
|---|---|---|---|---|
| మహోత్సాహం | - మహా | + | ఉత్సాహం | (ఆ + ఉ = ఓ) |
| ప్రధానోద్యోగి | - ప్రధాన | + | ఉద్యోగి | (అ + ఉ = ఓ) |
| సప్తర్షులు | - సప్త | + | ఋషులు | (అ + ఋ = అర్) |
| మహర్షి | - మహా | + | ఋషి | ( ఆ + ఋ = అర్) |

3. వృద్ధి సంధి :

"అ, ఆ" లకు "ఏ", ఐ లు పరమైతే ఐకారము. "ఓ, ఔ"లు పరమైతే 'ఔ' కారము ఏకాదేశంగా వస్తాయి. (ఐ ఔలను వృద్ధులని అంటారు)

ఉదా :

| | | | | |
|---|---|---|---|---|
| భువనైక | - భువన | + | ఏక | (అ + ఏ = ఐ) |
| అఖండై శ్వర్యం | - అఖండ | + | ఐశ్వర్యం | (అ + ఐ = ఐ) |
| మహైశ్వర్యం | - మహా | + | ఐశ్వర్యం | (ఆ + ఐ = ఐ) |
| పాపౌఘం | - పాప | + | ఓఘం | (అ + ఓ = ఔ) |
| దేశౌన్నత్యము | - దేశ | + | ఔన్నత్యము | (అ + ఔ = ఔ) |

4. యణాదేశ సంధి :

ఇ, ఉ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమగునపుడు క్రమంగా య, వ, ర, లు ఆదేశంగా వస్తాయి. (య, వ, ర, ల ను యణ్ణులు అంటారు)

ఉదా :

| | | | | |
|---|---|---|---|---|
| ప్రత్యక్షం | - ప్రతి | + | అక్షం | (ఇ + అ = య) |
| తర్వగ్రము | - తరు | + | అగ్రము | (ఉ + అ = వ) |
| పిత్రంశ | - పితృ | + | అంశ | (ఋ + అ = ర) |

@KTBS NOT TO BE REPUBLISHED

## సమాసాలు

సమాసం :

వేరు వేరు అర్థాలు గల పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడితే దానిని సమాసం అంటారు.

విగ్రహం :

సమాసం చేసినప్పుడు పదాల మధ్య లోపించిన విభక్తి ప్రత్యయాలు మొదలైన వాటిని చేర్చి సమాసం యొక్క అర్థాన్ని వివరించటం.

| | | |
|---|---|---|
| పూర్వ పదం | : | సమాసంలోని మొదటిపదం. |
| ఉత్తర పదం | : | సమాసంలోని రెండవపం. |

తత్పురుష సమాసం :

నిర్వచనం : సమాసంలోని రెండవ పదం యొక్క అర్థం ప్రధానంగా గలది.

ఉదా :

| | | | | |
|---|---|---|---|---|
| మధ్యాహ్నం | - | అహ్నము మధ్యభాగం | - | ప్రథమా తత్పురుషం |
| బ్రహ్మవేత్త | - | బ్రహ్మను తెలిసినవాడు | - | ద్వితీయా తత్పురుష సమాసం |
| గుణహీనుడు | - | గుణాలచేత హీనుడు | - | తృతీయా తత్పురుష సమాసం |
| స్త్రీ విద్య | - | స్త్రీ కొఱకు విద్య | - | చతుర్థీ తత్పురుష సమాసం |
| అగ్ని భయం | - | అగ్నివలనభయం | - | పంచమీ తత్పురుష సమాసం |
| రాజ భవనం | - | రాజుయొక్క భవనం | - | షష్ఠీ తత్పురుష సమాసం |
| మునిశ్రేష్ఠుడు | - | మునులయందు శ్రేష్ఠుడు | - | సప్తమీ తత్పురుష సమాసం |
| అసత్యము | - | సత్యముకానిది | - | నఞ్ తత్పురుష సమాసం |

బహువ్రీహి సమాసము

నిర్వచనం :

అన్యపదార్థము ప్రధానంగా కలిగివున్న దానిని బహువ్రీహి సమాసం అంటారు.

ఇది విశేష్యమునకు సంబంధించి ఉంటుంది. అంటే విశేష్యం ఏ లింగం, ఏ విభక్తిలో ఉంటుందో

©KTBS NOT TO BE REPUBLISHED

అదే విధంగా ఈ బహువ్రీహి కూడా ఉంటుంది.

ఉదా :

| | | |
|---|---|---|
| ముక్కంటి | → | మూడు కన్నులు కలవాడు. |
| నలినాక్షి | → | నలినముల వంటి అక్షులు కలది. |
| అరవిందానన | → | అరవిందమువంటి ఆననముకలది. |
| వృకోదరుడు | → | వృకమువంటి ఉదరము కలవాడు. |

అవ్యయీభావ సమాసం

నిర్వచనం :

అవ్యయీభావ సమాసం పూర్వ పదార్థ ప్రధానంగా ఉంటుంది. పూర్వపదం అవ్యయంగావుంటుంది.

వివరణ :

లింగ, విభక్తి, వచనములు ఏవీ లేనివి అవ్యయాలని అంటారు.

ఉదా :

| | | |
|---|---|---|
| అనురూపము | → | రూపమునను సరించి |
| యథాశక్తి | → | శక్తిననుసరించి |
| ప్రతిదినము | → | దినము దినము |
| యథావిధి | → | విధిననుసరించి |

## గణములు

గణములు మూడు విధములు, అవి

1. సూర్యగణములు 2. ఇంద్రగణములు 3. చంద్రగణములు

******

©KTBS NOT TO BE REPUBLISHED

# ఛందస్సు - ఉపజాతులు

1. ఆటవెలది :

ఇనగణ త్రయంబు ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది.

లక్షణాలు :

1. 1.3 పాదాలలో మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు ఉండును.
2. 2,4 పాదాలలో ఐదు సూర్యగణాలుండును.
3. 1-4 గణాల మొదటి అక్షరాలకు యత్రిమైత్రి చెల్లును.
4. ప్రాస నియమం లేదు.
5. ప్రాసయతి చెల్లును.
6. ప్రతి పద్యంలోను నాలుగు పాదాలుండును.
7. ఇది ఉపజాతికి చెందిన పద్యము.

ఉదా :

| | | | | |
|---|---|---|---|---|
| U I | I I I | U I | U U I | I I U I |
| అల్పు | డెపుడు | పల్కు | ఆడంబ | రముగాను |
| U I | U I | I I I | U I | U I |
| సజ్జ | నుండు | పల్కు | చల్ల | గాను |
| U I | U I | U I | I IU I | U I U |
| కంచు | మ్రోగు | నట్లు | కనకంబు | మ్రోగునా |
| U I | U I | U I | I I I | U I |
| విశ్వ | దాభి | రామ | వినుర | వేమ |

2. తేటగీతి :

సూర్యుడొక్కరుండు సురరాజు లిద్దరు దినకర ద్వయంబు తేటగీతి.

లక్షణాలు :

1. ప్రతి పాదమునందు ఒక సూర్యగణము, రెండు ఇంద్రగణాలు మరియు రెండు సూర్యగణాలు వరుసగా వస్తాయి.
2. 1-4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి కలదు.
3. ప్రాస నియమ ముండదు.
4. ప్రాస యతి చెల్లును.

©KTBS NOT TO BE REPUBLISHED

5. ప్రతి పద్యములోను నాలుగు పాదము లుండును.

6. ఇది ఉపజాతి పద్యము.

ఉదా :

I I I   U U I  I   I I U   I I I   U I

1. తనిసి  రేవేల్పు లు  దధిర  త్నముల  చేత

U I   U U I   I I U I   U I   U I

2. సర్వ  తీర్థాభి  గమనంబు  సర్వ  వేద

## 3. సీస పద్యము :

లక్షణాలు :

1. ఒక్కొక్క పాదాన్ని నాలుగేసి గణాలకు విరిచి, రెండు భాగాలుగా - చేయవచ్చు.

2. ప్రతి పాదమునందు వరుసగా ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు ఉంటాయి.

3. ప్రతి పాదములోను 1-3; 5-7 గణాల మొదటి అక్షరాలకు యతి మైత్రి ఉంటుంది.

4. ప్రాస నియమము ఉండదు.

5. ప్రాస యతి చెల్లును.

6. నాలుగు పాదములుండును.

7. దీని చివర ఆటవెలది కానీ, తేటగీతి కానీ తప్పక వుండవలెను. అప్పుడు పద్యము పూర్తి అగును.

ఉదా :  నల(ఇం)  భ(ఇం) సల(ఇం)  సల(ఇం)

I I I   I  U I I  I I  U I   I I  U I

1. వినుడు  సు రేశ్వరు వైన పాల  కులు వార్ధి

నల(ఇం)  త(ఇం)  హ(సూ)  న(సూ)

I I I I   U U I   U I   I I I

2. బొడిమిన  యీదివ్య  భూరు  హమున

ర(ఇం)  భ (ఇం)  ర(ఇం)ర  (ఇం)

U I   U U I I   U IU   U I U

@KTBS NOT TO BE REPUBLISHED

3. ఆలు నిర్వాహకురాలు భూదేవివియై
నగ(ఇం) నల(ఇం) హ(సూ)హస(సూ)

I I IU IIII U I UI

4. యేల భార కుడను నాఖ్య దెచ్చె
నగ(ఇం) నల(ఇం) గల(సూ) గల(సూ)

4. ద్విపద :

ద్విపద అంటే రెండు పాదములు కలదని అర్థం. ఇది దేశీయ ఛందస్సు. ద్విపదలో ప్రతిపాదంలోను వరుసగా మూడు ఇంద్ర గణాలు. ఒక సూర్యగణం ఉంటాయి. రెండేసి పాదాలకు ప్రాస నియమము ఉంటుంది. పాదమునందలి మొదటి అక్షరమునకు మూడవ గణము మొదటి అక్షరమునకు యతి చెల్లుతుంది. ద్విపదను ప్రాస నియమం లేకుండా కూడా రాయవచ్చును. అలా రాస్తే దాన్ని మంజరీ ద్విపద అంటారు.

ర | స ల | న గ | న
UIU | IIUI | IIIU | III
ఉదా: అక్కటా | యిదియేమి | హరుడ యొక్క | రుడ

భ | భ | ర | న
UII | UII | UIU | III
విక్కడ | నుండుట | యేమి గా | రణము

ప్రాస : అక్క, విక్క

## అలంకారములు

అలంకారములు ప్రధానంగా రెండురకాలు :

1. అర్థాలంకారములు : అర్థ ప్రధానంగా ఉండే అలంకారాలు అర్థాలంకారాలు.

2. శబ్దాలంకారాలు : శబ్ద ప్రధానంగా ఉండే అలంకారాలు శబ్దాలంకారాలు.

1. ఉపమాలంకారము :

ఉపమాన, ఉపమేయములకు మనోహరమైన పోలికను చెప్పితే అది ఉపమాలంకారమవుతుంది.

ఉపమాలంకారములో నాలుగు ప్రధాన అంశాలుంటాయి. అవి

1. ఉపమేయం : ఏ వస్తువును పోలుస్తున్నామో అది ఉపమేయం.

2. ఉపమానం : ఏ వస్తువుతో పోలుస్తున్నామో అది ఉపమానం.

© KTBS NOT TO BE REPUBLISHED

3. ఉపమావాచకం : ఉపమేయానికి, ఉపమానానికి గల సంబంధాన్ని తెలిపే పదం (వలె, లాగా, పోలె)

4. సమానధర్మం : ఉపమేయంలోనూ, ఉపమానంలోనూ సమానంగా ఉన్న ధర్మం.

ఉదా : సీతముఖము చంద్రబింబం వలె అందంగా ఉన్నది.

వివరణ :

ఉపమేయం - సీతముఖం

ఉపమానం - చంద్రబింబం

ఉపమావాచకం - వలె

సమాన ధర్మం - అందంగా ఉన్నది.

2. రూపకాలంకారము : ఉపమానానికి ఉపమేయానికి భేదమున్నా భేదము లేనట్లు చెప్పడాన్ని రూపకాలంకారము అంటారు.

ఉదా : సంసార సాగరమును ఈదుట మిక్కిలి కష్టం.

పై ఉదాహరణలో

ఉపమేయం - సంసారం

ఉపమానం - సాగరం

ఇచ్చట ఉపమేయమైన సంసారమునకు, ఉపమానమైన సాగరానికి అభేదమును చెప్పటం జరిగింది. కావున ఇది రూపకాలంకారమవుతుంది.

3. ఉత్ప్రేక్షాలంకారము : ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించి చెప్పుటను ఉత్ప్రేక్షాలంకారమందురు.

ఉదా : ఆ ఏనుగు నడయాడుకొండయా అన్నట్లున్నది.

వివరణ :

పై ఉదాహరణలో

ఉపమేయం - ఏనుగు

ఉపమానం - నడయాడుకొండ

ఇచట ఉపమేయమైన ఏనుగును ఉపమానమైన నడయాడు కొండగా ఊహించటం జరిగింది. కావున ఇది ఉత్ప్రేక్షాలంకారమవుతుంది.

******

NOT TO BE REPUBLISHED ©KTBS

# పద పట్టిక

అ
అగ్గలించు
అజరామరం
అవని
అనుగు
అతివ
అరసి
అర్కుడు
అనఘుడు
అంతర్ధానం
అష్టావధానం
అనుష్ఠానం
అభిమతం
ఆ
ఆతురత
ఆననము
ఆర్థిక
ఆర్జించు
ఆలకింపుము
ఆగంతకుడు
ఆపద్ధర్మం
ఇ
ఇహము
ఈ
ఈటె
ఉ
ఉల్లము
ఉరగము
ఉనికి పట్టు
ఉపనీతం
ఉప్పతిల్లు
ఉపాలంభనం
ఉపశమనం

ఉనికి పట్టు
ఉల్లాసం
ఔ
ఔచిత్యము
ఔన్నత్యం
క
కుజనులు
కొరలు
కొక్కెర
కళారూపాలు
కురవంజి
కటారు
కైవడి
క్రోధరసం
కండూతి
కందువ
కెరలు
గ
గాలము
గొడ్డలి పెట్టు
చ
చిటికె
జ
జడియు
జంకు
జానపదం
జాలరి
జిహ్వ
త
తరలు
తురగము
తాల్మి

తాళపత్రాలు
తర్ఫీదు
త్రివిక్రముడు
తలపోయు
తత్తరము
తప్తలోహం
ద
దూత
దైన్యము
ద్యుతి
దళము
దారుణం
ధూసర
న
నళినీదళం
నిఘా
నిక్కల
నొసలు
నిర్మగ్న
ప
పగటి వేషం
పథం
పవనం
పంకం
పట్టుగొమ్మ
పారావారం
పొత్తం
పరాకాష్ఠ

పరాగరేణువులు
ప్రాజ్ఞులు
ప్రభాతం
ప్రాలు
ప్రాణాంతకం
పరవశం
పావకం
బ
బందీఖానా
భ్రమరం
భంగి
మ
మర్త్యుడు
మేటి
మోక్షము
ముగ్ధ
మందాకిని
మిన్నేరు
మూఢనమ్మకం
ముగ్ధులు
య
యక్షగానం
యోధులు
ల
లోహము
లోలార్కుడు
వ
విన్నపము
వెన్ను
వాసి
విత్తము
విశిష్టం

విషాదం
వాంఛ
విలాసం
విచక్షణం
విపులీకరించు
వంద్యులు
విస్మయం
శ
శుక్తి
శీతాద్రి
శిఖరం
శ్రేయస్కరం
శంభుడు
శ్రేణి
స
సల్లాపం
సమావిష్టం
సంహారం
సమరశంఖం
సాగరం
సాక్షాత్కారము
సిరి
సైకతం
హ
హస్త కౌశలం

©KTBS NOT TO BE REPUBLISHED